Regd No. M. 3813

ప్రతి సోమ, గురువారము వెలువడు జాతీయ పత్రిక

సంపుటము ౧౬ సంచిక ౭౪

102662

గోలకొండపత్రిక

విడిపత్రిక ఒక అ[illegible]

హైదరాబాదు దక్కను

శా. శ. ౧౮౬౪ చిత్రభానుసం॥ర వైశాఖ శు॥ ౧ గురువారము ౧౬-౪-౧౯౪౨

జపాను దండయాత్ర నెదుర్కొనుటకు బరిస్సాలో సన్నాహాలు

మదరాసునుండి అనవసరమైన జనమును పంపివేయుట

ఏప్రిలు ౧౦, ౧౧, ౧౨వ తారీఖులలో వివిధ యుద్ధరంగములనుండి తెలిసినసమాచారములు ఈ దిగువవిమర్శింపబడుచున్నవి.

బర్మా

బర్మాలో ఒకవారము చప్పగానున్న తర్వాత మరల ౧౦వ తేదిన జపానీయులు [illegible] ... [illegible]

ఏప్రిలు ౧౦వ తేదిన బర్మాలోఉత్తరమున [illegible] ... [illegible]

ఇండియా

ఏప్రిలు ౬వ తేది [illegible] మదరాసునగరములో అధికారులు [illegible] ... [illegible]

ఇండియా సముద్రములో నౌకలవిధ్వంసము

[illegible]

చైనా

[illegible]

[illegible]

ఆస్ట్రేలియా ప్రాంతము

[illegible]

ఫిలిప్పైనుదీవులు

[illegible]

రష్యా

రష్యాలో [illegible] ... [illegible]

నాజీలపై దండయాత్ర ఆలోచన?

[illegible]

[illegible]మంత్రివర్గము రాజీనామ

[illegible]

అట్లాంటిక్ యుద్ధము

[illegible]

ఏప్రిలు ౧౨, ౧౩వ తేదీల విశేషాలు

[illegible]

ఆంధ్ర వాఙ్మయ సేవాసమితి- పాల్వంచ

[illegible]

ఏ. ఆర్. పి.

[illegible]

ఆంధ్రోద్యమచరిత్ర

తెనాలి, ఏప్రిల్ ౧౨

[illegible]

ఆంధ్రోద్యమమునకు గుంటూరు మండలము పుట్టినిల్లు. [illegible]

[illegible]

గొల్లన్నపాడు

[illegible] దూరములో ౨౦౦పశువులు చనిపోయెను-

మహబూబునగరం జిల్లా ఆంధ్ర మహాసభ నిజవృత్తాంతము

గోలకొండపత్రిక ౭-౪-౪౨ తేదీన "తెలంగాణ్యాంధ్రుడు" అను శీర్షికక్రింద ఒకప్రధానవ్యాసము ప్రకటింపబడి-దానియందు బంద్రవల్లి ఆహ్వానసంఘము చందాద్రవ్యము ఆహ్వానసంఘకార్యదర్శి "అపహరించిన" విషయమును వ్రాయుచు, మహాసభాధ్యక్షులగు శ్రీ మందుముల రామచంద్రరావుగారొసగిన ఉపన్యాసముపైగూడా అభిప్రాయము ప్రకటింపబడినది.

ఆహ్వాన సంఘ ద్రవ్యము

ఆహ్వానసంఘకార్యదర్శియగు శ్రీ ష్ట్రప్పయ్యవారు మహాసభఏర్పాటులకొరకై ప్రజలనుండి ప్రోగుగావించిన సుమారువదమూడువందలరూపాయిలు మహాసభఏర్పాటులకొరకై చెల్లింపలేదనునది పత్రికలోని వార్తయే-నేటిదనుక లభించిన కాగితములను, తెలియవచ్చినవిషయములననుసరించి ఈ మొత్తము మహాసభ... హిసాబుపత్రికలో యిమిడియున్నది- ఈ విషయము మహాసభసందర్భమున సభవారికి రశీదులతో, ప్రజలతోను రహస్యముగానుంచబడలేదు- ఆహ్వానసంఘాధ్యక్షులవారి ఉపన్యాసము అందును, తేను వారి ఉపన్యాసమునందును స్పష్టముగా ప్రకటించిరి- ఇట్టి సంఘటన అనుండి గుణపాఠము నేర్చుకొని ముందిట్టిపొరపాట్లు జరుగకుండాచూడవలెనని వారు చెప్పిరి- ప్రజోద్యమములయందు ఇటువంటి తప్పులు జరుగుట లేదనుటయొక్క దురదృష్టము- వీనినతిప్పుడును కప్పిపుచ్చక బహిరంగముగా ప్రకటించి సవరించుకొనుటయే ధర్మము ఆంధ్రమహాసభవారియున్నదని శ్రీ గోలకొండపత్రికాధిపతిగారికి మనవిచేయుచున్నాము-ఈ విషయమును ఇంకొకస్థానికసంఘము వారు పరిశీలించుచున్నారు.

అధ్యక్షులవారి ఉపన్యాసము

బంద్రవల్లిలో సమావేశమైన మహబూబునగరంజిల్లామహాసభవృత్తాంతమును గోలకొండపత్రికవిధముగ తెలిపింది ౨-౪-౪౨వ తేదీపత్రికలో ప్రకటించి దానిలో కొన్ని విషయాలను ఎత్తుకొని సంపాదకీయమును విమర్శించినదో తెలియుటలేదు- ప్రకటితమైనవార్తలు పత్రికావిలేఖరిచ్చి చేరియుండినదో, అవిలేఖరి మాత్రము సభలో చేరక పంపిన స్వకల్పితమైనవనియును, కేవలము ఊహామాత్రమైనవనియు చెప్పవలసియున్నది- ఆవార్తలన్నియు ఒకదానితోనొకటి సంబంధములేకుండ పంపబడినవి- ఏదియైన గోలకొండయంటివి కరాష్ట్రమున [తెలుగు పత్రిక సంపాదకులు] మాతో శ్రమపడు చేసినారంటే పాఠకులకు దురభిప్రాయమునకు అవకాశముకలిగిస్తున్నందుకు విచారములుగక మానదు- అధ్యక్షులవారు తమ ప్రారంభోపన్యాసములో యోగ్యతానాశ్, అనుమతించి దక్షిణదిక్కుననున్నగూర్చికొని, ఇంగ్లీషునుండులను వాదిసి నిరుపయోగమని కాని, ముఖ్యమగు సమస్యలు ఎత్తుకొనలేదు-ప్రస్తుతరాజకీయపరిస్థితులపైన రేవారు తమఅభిప్రాయ ఉపన్యాసమును చదివివినిపించిరి-అదేవిధముగ అధ్యక్షులవారు తమఉపసంహారోపన్యాసమున ఆంధ్రభాషనుగూర్చికాని, ఉర్దూభాషనుగూర్చికాని మాట్లాడనేలేదు-ఆంధ్రులకు అనుకూలమగు ఆంధ్రవిశ్వవిద్యాలయమును ఏర్పాటుచేయవలెయనుతీర్మానమును శ్రీ ...పాటి సత్యనారాయణగారు ప్రతిపాదించుట, దీనిని శ్రీ వందగిరి వెంకటావుగారు బలపరచుట జరుగనేలేదు. మాతృభాషనుగూర్చిన (౧౧)వ తీర్మానముయొక్క పూర్తి పాఠము ఈ క్రిందివిధముగ నున్నది,

"విద్యార్థుల మాతృభాషనుగణించక తెలియ బాలబాలికులందరకును ఉర్దూద్వారా విద్యగరపనిశ్చయించిన ప్రభుత్వవిద్యావిధానాన్ని ఈసభవారునిరసించుచు మాతృభాషద్వారా విద్యగరపుట,సహజమును, శ్రేయస్కరమను సూత్రము నంగీకరించి వెంటనేటిక్రీచులగు ఆంధ్రబాలబాలికలకువిపము ఉన్నత(హైస్కూలు) విద్యవరకును వారిమాతృభాషయగు ఆంధ్రభాషద్వారాగరపు ఏర్పాట్లుచేయవలయునని ప్రభుత్వమును ఈమహాసభవారుప్రార్థించుచు అట్టివిధానముక్రిందబడసిన విద్యకుఉపయోగముండుటకై ఆంధ్రప్రాంతములలోనిప్రభుత్వకార్యాలయాలందరకును ఆంధ్రమును ప్రభుత్వభాషగానిచుయ్యవలెనని కోరుచున్నారు."

ఈతీర్మానముయొక్క ప్రతిపాదన ఆమోదన జరిగిసిదప ఓటుకుపెట్టుటకుముందు అధ్యక్షులవారు జనసామాన్యమునకు విద్యావిజ్ఞానవ్యాప్తికి అవసరముగనున్న మాతృభాషలవిషయమున ప్రభుత్వవైఖరిఎంతఅభివృద్ధి నిరోధకముగనున్నదో విమర్శించుచు ఈవిధముగయింకను వ్యక్తపరచిరి- ఈరాష్ట్రములో ఉస్మానియాపత్రికల తప్పుడుప్రచారముల వల్లకాబోలును, మాతృభాషలు అభివృద్ధి చెందివ్యాపించినచో ఆంధ్రమహారాష్ట్ర కర్ణాటక భాషలప్రజలు తమతమభాషలసంస్కృతిద్వారా అన్యభాషలవారు యితరప్రాంతవాసులతోపాటు ఆలోకింపబోతారనే దిగ్భ్రమవల్ల మనభాషలను అణచివేయువిధానమును అవలంబించుట సరియైనవిధానముకాదని. మామాతృభాషల అభివృద్ధిని కోరుచున్నాము ఈరాష్ట్రములో నేవుండి. అవష్టాపిత ప్రచారమునకు క్రింది బాధ్యతాయుత ప్రభుత్వము సంపాదించుకుంటూ మనిరి- ప్రభుత్వముతో మాతృభాషలవిషయములో కలిగినవిధానమువల్ల ప్రజలలో ప్రతీకారశక్తి హెచ్చునదని తెలుపుచు ౧౦-౦౫సంవత్సరముల పూర్వము ప్రభుత్వవైఖరిఈవిధముగ లేనిరోజుల్లో ప్రజలలోఅంత సద్భావము కాకుండ దేవని తమ స్వవిషయమును ఉదాహరణముగ తెలిపిరి- అధ్యక్షులవారు తమ ఉదాహరణము నిచ్చుచు, తమ బాల్యమునందు ఉర్దూభాష యొకల మన్న స హనము, ప్రభుత్వప్రతీకారవైఖరికారణముగా లేకుండాపోయినదనియు తమతండ్రిగారు తెలుగుకంటె ఉర్దూకే ఎక్కువప్రాముఖ్యత నిచ్చుచు తమకువిద్యనభ్యసింపజేసిరనియు, తమకు ఇతరులు తెలంగాణ్యాంధ్రులకంటెను బాగుగ ఉర్దూభాషను గౌరవించెదమనియు, తమకుమారులకు ఉర్దూభాష నేర్పించెదమనియు కన్నె...చినమాటనిజమే యైనప్పటికి, వారు "ఆంధ్రమునకన్న ఉర్దూను నేను ఎక్కువ ప్రాముఖ్యతనిచ్చుచున్నాను" అనిఅనలేదు: మరియువారిఉపన్యాసముచే ఇట్టిభావమును గ్రహించేఅవకాశము గూడాలేదని నేను గట్టిగా చెప్పగలను. మాతృభాషాభివృద్ధిని కోరినంతమాత్రమున ఉర్దూవిషయమున ఆనాయిష్టతగా భావింపరాదనిరి. ప్రభుత్వము మాతృభాషలలో విద్యగరపుఏర్పాట్లు చేయుటకు ఉత్పాదాద్భవమునకు లేనియున్నచో దబ్బుచున్న గుంపుపెంపులకు సాధులు అర్థంగాలేదని తెలుపుచుతీర్మానము ఓటుకుపెట్టిరి.

ఉపన్యాస విధానము పాఠకులకు తెలియుటకు ఉపన్యాసముయొక్క పూర్తిపాఠమును ప్రకటించినచో బాగుండెడిది: అట్లొనర్పక ఒకభాగమును మాత్రమే ప్రకటించుచు, దానియందు స్వకల్పితములైన అబద్ధములు నింపి గోలకొండపత్రికాప్రతినిధి శ్రీ రంగచంద్రరావుగారి యెడల అన్యాయముచేసినారని మనవిచేయుచున్నాము.

శుద్ధభాషాసంస్కృతివాదము

ఈసందర్భమున భాషాసంస్కృతిసమస్యపై పునిజాంరాష్ట్రాంధ్రమహాసభవారివైఖరిప్రకటన మను అవసరమనుకాదనియే తలంచెదను ప్రస్తుత ప్రభుత్వనిర్మాణమందుప్రజల అర్థిక రాజకీయ హక్కులతోబాటు భాషాసంస్కృతికుల ధించినహక్కులుగూడాలెక్కలోకి... ఉండుటను.దుసంకేతమేమియులేదు. ఇదిప్రత్యేకముగామనరాష్ట్రమునకుసంబంధించినదేకాదు. రాజకీయముగాబానిసలైయున్నప్రజల భాషాసంస్కృతిహక్కులతోలగించితీసుకొనుటకు ప్రపంచ చరిత్రయందు పెక్కుఉదాహరణములు మనకు లభించును- రాజకీయముగావిముక్తిజెందనిప్రజల భాషాసంస్కృతిమొదలగు యితరసమస్యలు పరిష్కరింపబడజాలవనికూడా ప్రపంచచరిత్రచాటుచున్నది.

పైసిద్ధాంతమును దృష్టియందుంచుకొనియే ఆంధ్రమహాసభవారు ప్రస్తుతపరిస్థితియందు ఏసమస్యలకు దేశకాలానుగుణ్యముగా ఎంతప్రాముఖ్యతనీయవలయునో సరియైనదృక్పథముతో గమనించుచు తమకార్యక్రమమును నిర్ణయించుకొని నిర్వహించుచున్నారు. కొందరుశుద్ధభాషా సంస్కృతివాదులు ప్రస్తుతసాంఘిక నిర్మాణమును శాశ్వతముగా ఆలోచింపక భాషాసంస్కృతి సమస్యలకు అవసరమైన ప్రాముఖ్యతనివ్వచు ఆంధ్రమహాసభనుగురించి దుష్ప్రచారము చేయుచున్నారు. ప్రస్తుతసమయమున రాజకీయవిముక్తికి అవసరమగు నిర్మాణకార్యక్రమమును సాగించుటకే భాషాసంస్కృతినిజమైనసేవయగు,సిద్ధాంతరూపకములుగాదవలను పెడచెవినిబెట్టి కేవలం భాషాసంస్కృతులను జపించుటవలననే సమస్యలు పరిష్కరింపబడజాలవు. సరియైన దృక్పథముతో పనిచేయు ఆంధ్రమహాసభను గురించి తప్పుడుఅభిప్రాయములను ప్రబలజేయుచున్నారు నేడుకొందరు కాని మోసగించుకొనుచున్నారుగాని ప్రజలమోసగించజాలరు.

రావి నారాయణరెడ్డి
అధ్యక్షుడు.

నవయాంధ్రమహాసభ

శ్రీ మాదిరాజు రామకోటేశ్వరరావుగారుమహాసభాధ్యక్షులుగ రాజీనామా యొసగుటచే వారిస్థానమున శ్రీ ఉదయరాజు రాజేశ్వరరావుగారు బి.ఏ. ఎల్ ఎల్.బి, దేశముఖు ఎన్నుకొనబడినట్లు తెలియుచున్నది- వారుఆహ్వానసంఘాధ్యక్షులుగనుండు సభయొక్కఆర్టీకారభారముకూడ గమనించుట- వారుబాలా(గామములో వివేకవర్తులు. ఈసారియాడ నవయాంధ్రమహాసభతోపాటు మహిళాసభకూడ ధర్మపురములో జరుగును- మరల శ్రీమతి రంగమ్మగారు ... బలరెడ్డివిఅధ్యక్షులుగ జరుగుటకు మహిళాసంఘాధ్యక్షులుగ నెన్నుకొనినారు శ్రీమతి టీ. రాజా అంబరమ్మగారు (రాజేశ్వరరావుగారి సతీమణి) ఆహ్వానసంఘాధ్యక్షురాలుగ నెన్నుకొనబడినట్లు తెలియుచున్నది.

శ్రీ రాజేశ్వరరావుగారు ఆహ్వానసంఘాధ్యక్షులుగను వారిభార్య శ్రీమతి అంబరమ్మగారు ఆహ్వానసంఘాధ్యక్షురాలుగ మహిళాసభయుపసభను స్వీకరించి కార్యరంగమునకురావడము దేశమాతకు అనేకముఖలించినట్లుండును.

విశ్వబ్రాహ్మణ సంస్కరణవివాహము

[ఓ-వి] కొలనుపాక, ౯-౭-౫౧

చైత్రబహుళ పాడ్యమి జనగామలో చేరిన తమ్మడపల్లి గ్రామమున మయబ్రహ్మ రాజయాచారి గారి చిరంజీవి కూతురగు సత్యమ్మను వెనుకటి త్రిలింగాచారి కుమారుడగు సిద్ధయాచార్యులకు ఇచ్చి వివాహము చేసిరి-దాదాపు పది గ్రామాల విశ్వబ్రాహ్మణులు ఇట్టి సంస్కరణ వివాహమందు పాల్గొనిరి-కొలనుపాక రామాచారి, వెంకటాచారి బ్రహ్మచారి, మరియు బచ్చన్నపేట రాజయాచారి వెంకటాచారి గారలు ప్రయత్నముల్ల అట్టి వివాహము చాల వైభవముగా జరిగినదని చెప్పవచ్చును.

పాఠశాలలగతి

కొలనుపాకలో ప్రజలు తొమ్మిది పాఠశాలలను స్థాపించుకొని పంతుళ్ళకు వారే జీతాలు ఇచ్చుకొంటూ పాఠశాలలను నడపుకొనుచున్నారు- రెండుకాలి కొపాఠశాలలుకలవు-ఒకటి అంటరాని వారిపక్షమున నడుపబడుచున్నది-మరొకటి జైనమందిరపక్షమున నడుపబడుచున్నది-జాగీరుపక్షమున ఒక ప్రాథమిక పాఠశాల నడుచుచున్నది-ఇక ఘోరముగనున్నది [illegible]

పరశురామజీతి

(న్యూ-వి) హార్వెన, ఖుర్దాదు [illegible]

[illegible]

(న్యూ-వి) ౧-౩౫౧

[illegible]

గ్రంథాలయమహాసభ

తెనాలితాలూకాలో పెదపాలెము గ్రామములో ౧౧,౧౨ ఏప్రెలు తేదీలలో సురవరము ప్రతాపరెడ్డి గారి అధ్యక్షతలో ఆరవ ఆంధ్రదేశ గ్రంథాలయమహాసభ జరుగవలసివున్నదియుండెను- కాని ఇంతలో కోకనాడవిశాఖపట్టములో జరిగినవిమానదాడులవలన దేశమందు అలజడి వ్యాపించినందున ఈపరిస్థితి మహాసభకు అనుకూలము కాదని ఆహ్వానసంఘమువారు నిర్ణయించి అందరికిని ఉపన్యాసకులకు ముందుగా తెలిపి మహాసభ తాత్కాలికముగా ఆపివేసినారు-మంచిపరిస్థితులేర్పడిన తర్వాత మరల జరుపుటకై నిశ్చయించినారు-

ఉస్మానుషాహీ మిల్లు తగవు

మైమిల్లుతగవు అంత పొందినదని తెలియవచ్చుచున్నది-నవాబు హియాతుజంగు స్వాము మిల్లుకార్మికుల అధ్యక్షులిట్లు తెలుపుచున్నారు-మిల్లు కార్మికుల నాయకులను వాంఛ చేయుటనుండి వెళ్ళగొట్టినప్పటినుండి మిల్లు యజమానులు వారిలో మతద్వేషాలు కల్పించే ప్రయత్నాలు చేసినారు- పోలీసువారు మిల్లువారి పక్షం వహించినారు- మిల్లుపనివారికి సభకు వెళ్ళనియ్యక పోయిరి-కాని మతద్వేషాలు పురికొల్పేవారికి సెలవిచ్చిరి-ఇక పనివారిలో మతభేదాలు రగుల్కొను సమయము వచ్చినందున పనివారు వెంటనే [illegible]

మిత్రమండలి

[న్యూ-వి] [illegible]

[illegible]

చిరకాలము నుండి [illegible]

నిజాంరాష్ట్రాంధ్రమహాసభ

కార్యకారిణీసభా సమావేశము

హైదరాబాదు ౧ ఖుర్దాదు:-

వెంకటాద్రి దేవాస్ట్రు ౧౩౫౧ ఫ. శుక్రవారము నాడు హనుమకొండలో ని,రా,ఆం. మహాసభ కార్యకారిణీసభా సమావేశము శ్రీ రావి నారాయణరెడ్డి గారి అధ్యక్షతన జరిగెను- కార్యాక్రమని ర్ణయములు:-

౧. శ్రీ అధ్యక్షుల వారిచే మహాసభా నియమావళిన్యాతము ౧౬ (అ) ప్రకారము మహాసభాధ్యక్షపదవికై ప్రతినిధుల నుండి అభ్యర్థులను కోరిందుటకు కార్యకారిణీసభవారి అంగీకారమును నిరీక్షించుచు నిర్ణయించిన తేదీ నియమానుసారము స్థాయిసంఘసభ్యులను మహాసభాధ్యక్షుని ఎన్నుకొనుటకు నిర్ణయించిన ౧౫ ఖుర్దాదు తేదిని కార్యకారిణీసభవారు ధృవపరచిరి.

[illegible]

విమానదాడుల నుండి రక్షణ

విమానదాడులు సంభవించినట్లయితే ప్రతివారును ఈ క్రింది విషయాలను గమనించవలెను,

అన్ని పరిస్థితులకు సంసిద్ధముగా ఉండవలెను- ఇంటిలో పరిభాగములోని గదిలో ఉండవలెను- దానికి అద్దములు తలుపులు కిటికీలు లేకుండుట మంచిది. [illegible] విమానదాడులు సంభవించితే [illegible]

[illegible]

హైదరాబాదు ప్రత్యేక డొమినియనుగ ఉండ వచ్చునా?

హైదరాబాదునాయకుని ప్రశ్నకు క్రిప్సుగారి జవాబు

హైదరాబాదు, ఏప్రెలు ౧౫ "దక్కను హైదరాబాదు సంస్థానము ప్రత్యేకముగా ఇండియాలో ఒకస్వతంత్రయూనియనుగా గాని డొమినియనుగా గాని వుండవచ్చునా? ఇండియాలో తక్కిన యూనియనులతోపాటు హైదరాబాదుసంస్థానముకూడా బ్రిటిషుకామనువెల్తులో అన్ని హక్కులు కలిగిన ఒక సమానభాగస్వామిగా వుండవచ్చునా?" అని దక్కను హైదరాబాదు సంస్థానమున కుచేరినసయ్యదు అబ్దుల్లతీఫుగారు క్రిప్సుగారికి వ్రాసినారు.

దీనికి క్రిప్సుగారితరఫున వారి కార్యదర్శి యిట్లు జవాబు వ్రాసినారు-

"ఇండియాలో క్రొత్తగా ఏర్పడనున్న ఇండియాయూనియనులో చేరుటకు అంగీకరించని సంస్థానాలన్నియు కలిసి ఒక ప్రత్యేక యూనియనుగా ఏర్పడవీలులేదు- ఇండియాయూనియనులో చేరుటకు బ్రిటిషుఇండియాలో కొన్ని రాష్ట్రములు గాని, ఒక రాష్ట్రముగాని, అంగీకరించనియెడల యీసంస్థానముగాని ఆ రాష్ట్రముతో కలిసి ఒక యూనియను యేర్పడవచ్చును- ప్రధానయూనియనుకుగల హక్కులన్నియు ఆయూనియనుకు కూడా వుండును" అని కేంద్ర మంత్రి ప్రతినిధులతో యిదివరకే చెప్పియున్నాము. ఆసంస్థానము ఆరాష్ట్రమునకు దగ్గరగా వుండవలెను."

గోలకొండ పత్రిక

చిత్రభాను సం॥ర వైశాఖ శు॥ ౧ గురువారము

సమాధాన భంగము

ఎన్నియో ఆశలను కలిగించి బ్రిటిషుయుద్ధ మంత్రివర్గమువారి చేపంపబడిన భావిభారతరాజ్యాంగప్రణాళిక భగ్నమైపోయినది. రాయబారిగావచ్చిన సర్ క్రిప్సుగారు తాను తెచ్చిన వరప్రసాదాలనన్నింటిని మరల తనపెట్టెలో పెట్టుకొని వచ్చినదారినే తిరిగిపోయినారు. ప్రసాదింతమన్న వరములనన్నింటిని ఉపహరించుకొన్నామని స్పష్టముగా ప్రకటించి వెళ్లిపోయినారు.

రెండు వారములనుండి ఒకహిందూస్థానమందేకాక ఇంగ్లాండుఅమెరికా రష్యా, చీనా దేశాలలోను గొప్పప్రచారమునకు గురియైనక్రిప్సువరములు తుదివరకును ఏదోయొకరీతి ఆశలుకల్పించుచూ తటాలున భగ్నమైపోయెను. ఇప్పుడువనకు దానికారణాలన్నియు తెలియవచ్చినవి. ఈరాయబారము భగ్నమగుటకు క్రిప్సుగారే తెలిపినటుల రెండేరెండుముఖ్యకారణాలై యున్నవి. ఒకటిముందుముచ్చట అటుపెట్టి యిప్పుడేమిమాకు ఇస్తున్నారయ్యా అని కాంగ్రెసువారడుగుటయైయున్నది. ఇప్పుడింతకుమించు ఏమిన్నీ లేదని బ్రిటిషువారి అభిప్రాయము. రెండవది ఇప్పట్లో దేశరక్షణమే సర్వప్రాధాన్యమైనట్టిది. అందుమాకేమిస్థానమున్నది? అని కాంగ్రెసువారు అడిగినారు- ఇక్కడనేమాకున్నూ పట్టింపుకలదని బ్రిటిషు ప్రభుత్వమువారన్నారు. అట్లైతే మీకుమాకు పొత్తుకుదరదుపొండి అని కాంగ్రెసువారు నాజూకుగా నిరాకరించినారు. ఇదియావత్కథా సారాంశము.

అయితే తప్పెవరిది? అని అందరున్నూ అడుగుచున్నారు. ఇక్కడనేఅభిప్రాయభేదమున్నది. కొందరు బ్రిటిషువారిదేమిన్ని తప్పులేదంటారు. కొందరు కాంగ్రెసువారిదేమిన్ని తప్పులేదంటారు. అయితేయీవరములను నిరాకరించినది- కాంగ్రెసువారొక్కరేకాదు. ముస్లింలీగువారున్నూ నిరాకరించినారు. హిందూమహాసభవారున్నూ నిరాకరించినారు. సిక్కులున్నూ నిరాకరించినారు- తుదకు మితవాద నాయకులుకూడతృప్తిపడకపోయిరి- అయితేయిన్ని నిరాకరణాలలోను ఒక్కొక్కరు ఒక్కొక్కవిధమగు కారణమునుచూపించినారు- ఒకరుపాకిస్థానస్పష్టంగా మేముకోరినట్లుగా సంపూర్ణంగా ప్రసాదించలేదని తప్పుపట్టినారు. ఒకరు పాకిస్థాన్ ప్రసాదించినారు కనుక మాకు పూర్తిగా అక్షేపణమున్నదన్నారు- ఎట్లైతేనేమి హిందూస్థానమందలి అన్ని రాజకీయ మతవర్గములవారి కందరికిని తృప్తి కలిగించలేదు.

ఇతరవర్గాల వారెన్ని చెప్పినను వాటికివిలువలేదని హిందూస్థానీలకును ఆంగ్లేయులకును ప్రపంచానికిని అందరికిని బాగాతెలియును- కాంగ్రెసువారి దేముంది అనికాంగ్రెసును కొంచపరుచుటకు పాలిఫాక్సుప్రభువు గారివంటి వారెందరు ప్రచారముచేసిననేమి? కాంగ్రెసువారికి దేశమంత పలుకుబడిలేకుంటే బ్రిటిషు ప్రభుత్వమువారు ఎన్నడో వారిని ప్రక్కకుకూలవేసి యితరవర్గాలనన్నింటిని కలిపి వారితోసమాధానమును పొందియుందురు- క్రిప్సుగారు రెండువారాలు అదేపనిగా కాంగ్రెసువారితోనే ప్రధానముగా సంప్రతింపులు ఎందుకు చేసెను విఫలుపైన తర్వాత ఇతరపక్షాలతో వేరుసంప్రతింపులుచేయకపోయెను?

కాంగ్రెసువారు కోరిన కోరికలు ఎంతవరకుసమంజసమో ఆలోచింతము. యుద్ధకాలములో జాతీయ ప్రభుత్వమేర్పడితే దానికేమి అధికారాలుండును. ఏమిబాధ్యతయుండును. ఇప్పట్లో వైస్రాయిగారికి సర్వాధికారాలున్నవి. వారికి శాసనసభలయొక్కయు మంత్రిసభయొక్కయు ఏకాభిప్రాయములను రద్దుచేయు అధికారాలున్నవి- ఆ యధికారాన్ని వారు వినియోగించకుండా ఏవిషయమైజాతీయ మంత్రివర్గము ఏకాభిప్రాయముతో తీర్మానించునో దాన్ని వైస్రాయిగారుఅంగీకరించునట్లు మాటయిస్తే మేము ప్రభుత్వభారమును వహింతుమని కాంగ్రెసువారన్నారు- ఇదేమాత్రమున్నూ వీలులేదని బ్రిటిషు ప్రభుత్వమన్నది- ఈవిధముగా చేసినచో అధికసంఖ్యాక వర్గము నిరంకుశముగా వర్తించునన్నది. కాంగ్రెసువారు అధికారాలకెన్నడును ప్రాకులాడలేదు. అధికారమువచ్చిననాడు జీతాలుపుష్టిగాస్వీకరించక అందుదశాంశపు జీతమును మాత్రమే స్వీకరించిరి. మరియు ఏనాడు స్వరాజ్యమేర్పడునో ఆనాడు కాంగ్రెసు అంతరించిపోవుననియు, దాని జీవితము అరటిచెట్టువంటిదనియు కాంగ్రెసునాయకులెన్నియో మారులు స్పష్టముచేసియుండిరి- కావున కాంగ్రెసువారు నిరంకుశులగుదురన్న మాటనువ్వరును విశ్వసించరు. కాంగ్రెసువారిపై అల్పసంఖ్యాకవర్గాలకు విశ్వాసములేదట! ఒకముస్లిములీగువారు మాత్రమే కాంగ్రెసువారిపై లేనిపోని అబద్ధపు ఆరోపణలుచేసియుండిరి- కానిఇతరముస్లింవర్గాలన్నియు వారిఆరోపణలను ఖండించెను. హిందూమహాసభకూడాకాంగ్రెసును తప్పుపట్టినది.—కాంగ్రెసు ముస్లిముల పక్షపాతమే ఎక్కువగా వహించినదన్న కారణముచే తప్పుపట్టెను. హరిజనవర్గానికి కాంగ్రెసుచేయుచున్న సేవవంటి సేవను ఏవర్గముగూడా నేటివరకుచేసియుండలేదు- పైగాఎన్నిమారులు ఎన్నికలుజరిగినను కాంగ్రెసువారికే అద్భుతమగు జయముకలిగెను. అదిసహజమే. ఇట్టికారణాలచేత కాంగ్రెసువారు నిరంకుశులగుదురన్నమాట సరికానేరదు.

మరిదేశరక్షణవిషయములో కాంగ్రెసువారు బ్రిటిషువారి యుద్ధక్రియాకలాపములో దఖలియ్యమని స్పష్టపరచినారు. తామును అందుపాల్గొని తమకుతోచిన సలహాలనిచ్చుచుందుమన్నారు. పైగా దేశమంతయు పూర్తిగా కదిలించి అద్భుతరీతిగా యుద్ధసహాయము చేయుదుమన్నారు. ఇందు అసమంజసత కనిపించలేదు.

కాంగ్రెసువారిలో ఇంతవరకు అహింసాసిద్ధాంతముప్రధానాంగముగానుండెను. ఇప్పుడుదానికితిలోదకాలిచ్చిరి కొన్నట్లు! గాంధిగారొక్కరేఅహింసను వదలకుండాఉన్నారు. ఒకమారుపూనాతీర్మానముతోకాంగ్రెసువారు గాంధీగారితోవేరుపడిరి. మరల నీవేగతియని బొంబాయిలోవారితోసమాధానపడిరి. మరలయిప్పుడు గాంధీగారితో వేరుపడినారు. కానిఫలములేకపోయెను. మరల సమాధానపడుదురో యేమో!

ఈ క్రిప్సురాయబారము వారు తెచ్చిన వరప్రసాదములు భగ్నమైనందున విచారములేదని అనేక భారతీయ పత్రికలు విమర్శించెను. కాని మాకు మాత్రము విచారము కలుగుచున్నది-

దేశరక్షణ శాఖలో అల్పాంశమును మాత్రము కాంగ్రెసుకిచ్చు సూచన

క్రిప్సు, ఆజాదు గారల ఉత్తరప్రత్యుత్తరములు

సర్ స్టాఫర్డుక్రిప్సు గారికిని, కాంగ్రెసు అధ్యక్షుడగు మౌలానా అబుల్ కలాం ఆజాదుగారికిని జరిగిన ఉత్తరప్రత్యుత్తరములు ఏప్రిలు ౧౧వ తేదిన పత్రికలలో ప్రకటనార్థమిచ్చి వేయబడినవి. వాటిలోముఖ్యవిషయములు ఈదిగువ తెలుపబడుచున్నవి.

క్రిప్సు గారు ౧౯౪౨ మార్చి ౩౦వ తేదినమౌలానా ఆజాద్ గారికివ్రాసినలేఖలో ఇట్లుండెను. నిన్న రాత్రివారు వైస్రాయిగారితో మాట్లాడే అవకాశము లభించెను. వారుచిత్తుప్రకటన [క్రిప్సు గారు తెచ్చినట్టి బ్రిటిషుప్రభుత్వనిర్ణయము] లోని "ఈ" అనుభాగమును అచరణలో పెట్టుటఎట్లో తమ అభిప్రాయములను నాకువివరించివాటినిగురించితాలో చర్చలిపిరి.

"బ్రిటిషు సార్వభౌమప్రభుత్వమునకును ఇండియాప్రభుత్వమునకును బాధ్యతలను ఏవిధముగా విభజించవలెననువిషయమున కడపటినిర్ణయము పైచెప్పినప్రకటనలోని "ఈ" అను భాగములో చెప్పినట్లేయునుమాటను విశదముగా తెలిసికొనవలెను, ఈవిషయమున నిర్ణయము నేటిరాత్రికి నాకేడిరోయీశ్వవ్యాసములో సాధ్యమైనంత విశదముచేసెదను.

ప్రధానసేనాని [కమాండర్ ఇన్ చీఫ్] భారతదేశములో సేవలన్నిటికిని సర్వాధికారి. మరియు ఆయన కార్యనిర్వహకసమితిలో దేశరక్షణశాఖ సభ్యుడు, ఈరెండుఅధికారములవల్లవారికుండే విధులకును పనులకును ఎట్టివిరోధముకలుగకుండ ఇండియా ప్రభుత్వమువారికి దేశరక్షణవిషయమునకు బాధ్యతలను సంబంధించిన ఒకఅధికారస్థానమున భారతీయునొకనిని నేర్పుకొనుట సాధ్యమా కాదాయని తెలిసికొనుటకై భారతీయ నాయకులతో ఆలోచనచేయుటకు వైస్రాయిగారొప్పుకొనగలరు.

యుద్ధవిరామంతోపాటిగా ఇయ్యనున్న ఆ స్వరాజ్యముయొక్క స్వరూపమును జాతీయప్రభుత్వ రూపముగాను దానికి దేశరక్షణమందు బాధ్యత కలిగియుండునట్లుగాను ఇప్పుడు బ్రిటిషుప్రభుత్వము వారు ప్రసాదించియుండిన అంతగానష్టముకాకుండెడిది. యుద్ధములో బాగా ఉద్రేకోత్సాహములతో భారతీయులు పాల్గొనుటను ఇంగ్లీషువారును వారిప్రభుత్వమున్నూ ఎప్పుడుకోరుచున్నదో అప్పుడుదానికితగిన వాతావరణమును ఇప్పుడేకలిగించినచో అందుఅసమంజసత్వముకానరాదు క్రిప్సుగారుమరల ఏమిన్నీ ప్రయత్నముచేయకుండా వెళ్ళిపోయిరి- ఈరాయబారము భగ్నమగుటవలనభారతదేశానికి నష్టముకలుగుటయేకాక బ్రిటిషుసామ్రాజ్యానికిని నష్టముకలుగును శత్రువుద్వారముపద్దని లిచినాడు. తానుచే మదలచిన భీభత్సమునకు ప్రాతిపదికముగా విశాఖపట్నములోను కాకినాడలోను సంచకరమిచ్చి పోయినాడు- ఈ సమయములో బ్రిటిషుప్రభుత్వమున్నూ భారతీయ రాజకీయ వర్గాలున్నూ సమాధాన పడుసంతటి రాజకీయచతురులుకారా? మన దురదృష్టముబలీయముగానున్నందున నేససమాధానముకుదరకపోయెను సమాధానములేక కాలహరణముచేసి యుద్ధమందు భారతీయులు ఆసక్తితో పాల్గొనకపోయినచో అపాయము సంభవించును. ఇట్టి సమస్యలకు వాయిదా వేసేదానికిపీలులేదు- వెంటనే దానికి సమాధానము కుదురకపోవుట చాలా విచారకరము. హిందూస్థానీలింకను దేనికిను స్థానానికిగాని, స్వరాజ్యానికిగాని హక్కును సంపాదించుకొన గలిగినవారుకారు. వారిలో ఐకమత్యము లేకుండుట దీనికి ప్రధానకారణము. భావిగతి యెట్లున్నదోయేమో?

"ఇంతకుముందు నేను మిమ్మలను చూచినప్పుడు మీరడిగియున్నందువల్ల ఈ సమాచారమును నేను తమకు తెలుపుచున్నాను"

౧౯౪౨ ఏప్రిలు ౧౦వతేదిన క్రిప్సుగారి నుండి ఆజాదుగారికిపంపినలేఖలో ఈక్రిందివిషయములున్నవి "హిందువులపత్రికలనుచూడగా భారతదేశరక్షణమై బాధ్యతనుగురించదినసుఖ్యవిషయములో కాంగ్రెసువారి మనస్సులలో ఇంకను చిక్కులున్నట్లుకనపడుచున్నది-

"ఈఅంశమునువిశదముచేయుటకు నాచేతనైనవరకుచేసితినికాని ఏవిషయమునుగాని పొరపాటుగాగ్రహించుటవల్లరాయబారము విఫలమగుట అనర్థమని నాకుతోచుచున్నది. కాబట్టి నాతోకూడ కలిసి తమరిని పండితజవహర్లాలునెహ్రూగారిని ప్రధానసేనానికలిసి మాట్లాడవలెనని నేనువారిని అడుగవచ్చునేమోయని మీకు సూచించుచున్నాను- వారు మాకుఈవిషయములో సాంకేతికమైన చిక్కులనువివరించగలరు- ప్రభుత్వముయొక్క ఈశాఖకుసంబంధించిన బాధ్యతల పంపకమును గురించి మీరుచేయదలచినసూచనలను వారికి చేయవచ్చును, దురదృష్టవశమున వారిప్పుడు కలకత్తాలోనున్నారు- కాని ఎక్కువకెక్కువ శనివారమునాటికి ఇక్కడకు రాగలరు- అపలుఈలోగా నేను రావచ్చును- ఈమాటవల్ల ప్రయోజనముండగలదని నేననుకొనుచున్నాను-మీరును అట్లే తలచినచో వారిని పిలిపించెదను. తత్ఫలితమేమైనను మేము వారిని అడిగెదను. అవిషయమునదిక్కుదిగానిదిందువని నేనుముందుగా భావించుటలేదు-

ఆజాదుగారు ౧౯౪౨ ఏప్రిలు ౧౦వ తేదిన క్రిప్సుగారికి ఈక్రిందిలేఖనుపంపిరి: "నేటిమీలేఖ నాకు చేరినది. వందనములు.

"మీ కిష్టమగుచో నేను ప్రధానసేనానిగారితో సంతోషముగా మాట్లాడగలను- పండిత జవహర్లాల్ నెహ్రూగారుకూడ నావెంట రాగలరని నేననుకొందును.

ఇతామువారు తెలిపిన సూచనలనుగురించి నా సమితివారు ఇదివరకే నిర్ణయమునకువచ్చియున్నారు-దీనినిసమితివారు తమకుపంపించవలెననిగాక. కేవలా అందులోనిఏఅంశమునుగురించిగాని తామురచర్చించదలచినచో స్వయముగా తెచ్చి తమకు యివ్వవలెననిగాని నేననుకొనియుంటిని. ఈనిర్ణయము ఒక్క దేశరక్షణను గురించినదేగాక యితరవిషయములనుగురించికూడనున్నది-దానిని నేనుతామెతో ఇప్పటికేఒకప్పుడు తమకు పంపగలననుకొనుచున్నాను-దీనినిగురించితామె మరలనన్ను కలిసికొనదలచినచో, నేనుసంతోషముతో రాగలను.

"తమలేఖలో హిందువులపత్రికలమాట ఎత్తినారు-అసలాఏమివిమాద్భావము నాకుసరిగా తెలియుటలేదు.

ఏప్రిలు ౧౦వ తేదిననే క్రిప్సుగారు ఆజాదుగారి పైలేఖకుక్రిందిసమాధానమునంపిరి: "మీలేఖఅందినది-కృతజ్ఞుడను-ప్రధానసేనానిగారు తిరిగివచ్చిన వెంటనే వారిని కలియుటకు నేను ఏర్పాటుచేయగలను.

"తాముపంపించుచున్న పత్రములో నాసూచనలనుగురించి కాంగ్రెసు కార్యకసమితివారి అభిప్రాయములు తెలుపబడినవేగాని, మనముమరలకలిసికొనబోవుచున్నాముకనుక కాంగ్రెసు వైఖరినిగురించి అంతిమనిర్ణయముగా ఉద్దిష్టమైయుండదని నేననుకొనెదను-

"దానినిగురించి తాముకేవలము దయతో ౧౧౫. కోకవచ్చిమాదగలిగినచో తమకు చాల కృతజ్ఞుడనైయుందును.

"హిందూపత్రికలుఅన్నందుకు క్షమాపణచెప్పుకొనుచున్నాను. "హిందూస్థాన్ టైమ్సు" ఇంకను ఇతరపత్రికలు అని చెప్పదలచితిని."

క్రిప్సుగారుఆజాదు గారికి ఏప్రిలు౧౦వ తేదిన ఈ క్రిందిలేఖను పంపిరి:

"నేనుఇప్పుడు ప్రధానసేనానిగారినికలిసి మాట్లాడగలిగితిని-వారుమీతోను, పండిత జవహర్లాలు గారితోనుకలిసి దేశరక్షణగురించినవిషయములను సంతోషముతోచర్చించగలరు- మీకుసౌకర్యము అయినచో, రేపుసాయంకాలము ౬.౩౦-లకే జనరల్ వేవెల్ గారికి అనుకూలించును-ఇట్లుచేయగలిగినచో తాముఇక్కడికి౬.౩౦లకొట్టుటకుగం విమానాలముందుగా ఇక్కడికి రాగలరు-నేను మిమ్ములనుతోడ్కొని ప్రధానసేనానిగారికార్యాలయమునకు పోయెదను.

"వ్యక్తమునుగురించి తాముఏవేనివిశేషాంశములనుఅడుగదలచియున్నచో వాటిని ఒకకాగితముమీదవ్రాసి రాత్రికానిరేపుఉదయముకే వెంటవెంటనే గాని నాకుపంపించినచోనంచెదను-ఎందుకనగా ప్రధానసేనాని గారు సమావేశమునకుముందే వాటినిగురించి ఆలోచింగలరు."

ఏప్రిలు౭వ తేదిన క్రిప్సుగారు మౌలానా ఆజాదుగారికి ఈక్రిందిలేఖను పంపించినారు.

"నేనిదివరకుమీతో మాట్లాడినపుడు వాగ్దానముచేసినట్లే, చిత్తుప్రకటనలోని "ఈ" అనుభాగముప్రకారము భారతీయుల ప్రతినిధియగు ఒకరిపరిపాలనలోనికి భారతదేశరక్షణవిషయము రాదని తమకార్యసమితిచేసిన ఆక్షేపణలకుసంతసించేయుటకుగాను ఇకనేమిచేయవలెనో సార్వభౌమప్రభుత్వమువారినడిగి కనుగొంటిని- యుద్ధముజరుగుచున్నందువలన ఈకాలము ఇప్పుడుండే రాజ్యాంగములో ఎట్టిమార్పులనుగానిచేయుట సాధ్యపడదు- కార్యసమితివారు పూర్తిగా గ్రహించియేయున్నారు- అయినను భారతీయులప్రతినిధులకు చిత్తుప్రకటనలోని"ఈ"అనుభాగములో చెప్పియున్న సిద్ధాంతమునకువిరోధములేకుండ యుద్ధకాలములో ప్రభుత్వమునందు సాధ్యమైనంత ఎక్కువభాగమును ఇవ్వవలెననియే సార్వభౌమప్రభుత్వమువారు కుతూహలము కలిగియున్నారు-

"ప్రధానసేనానిగారి అభిప్రాయమునుసరించిన సాంకేతికమైనచిక్కులను నేనువిశదపరచియుంటిని-

"ప్రణాళికనుబట్టికొన్నచో, ఇప్పుడుకార్యసమితిలోని ఇతరసభ్యులపరిపాలనలోనుండే భారతదేశరక్షణముఖ్యవిషయములన్నియు ఉదాహరణార్థము ప్రజలరక్షణ, సామగ్రులసేకరణ, నేతయవిషయములు, రాకపోకలనుస్వసవక్రొత్తశాఖయు ప్రభుత్వములో భారతీయప్రతినిధులైనసభ్యులచే పరిపాలించబడగలవు-

"కాని సార్వభౌమ ప్రభుత్వమువారు భారతీయులకోరికలనుతీర్చుటకై శక్తమైనదంతయు చేయవలెననియు, రెండుదేశాలప్రజలలోనికి నవిశ్వాసమునుపెంచుటకుమంచిదనిపిస్తున్న విశ్వాసమును పెంపొందించవలెననియు చాలకుతూహలముకలిగియున్నారు.

"అత్మరక్షణకై భారతీయప్రజలను మనస్సునకాటుకొనిపిజ్ఞప్తి చేయుట అవసరమనిచెప్పినమాటకబ్బవలెననికూడావారు ఒప్పుకొనుచున్నారు.

"కాబట్టిఇప్పటిచిక్కులోనుండి తొలగుటకై ఈక్రిందిసూచనలనుచేయుటకు నాకధికారము లభించినది-

"ప్రధానసేనానికి వైస్రాయిగారికార్యసమితిలోయుద్ధమంత్రిస్థానముండవలెను- వారికిభారతదేశములోనిసేనల యుద్ధచర్య అన్నిటిపైనను సార్వభౌమప్రభుత్వముయొక్కయు, యుద్ధమంత్రివర్గముయొక్కయు ఆదేశములకులోబడి సంపూర్ణాధికారము ఉండవలెను- యుద్ధమంత్రివర్గమందుభారతీయుల ప్రతినిధిఒకడుండవలెను- ఆయనకుభారతదేశరక్షణను సంబంధించినఅన్నివిషయములందు ఇక్కడనున్నయులతో సమానమైనఅధికారముండగలదు- పసిఫిక్ సమితిలోకూడ ఆదేవిధముగ ఒక భారతీయప్రతినిధిసభ్యునిగచేర్చుకొనగలము,

౧౦ భారతీయులప్రతినిధిగానొకనిని వైస్రాయిగారికార్యసమితిలోచేర్చుకొందురు- అతనికిదేశరక్షణశాఖలోను ప్రధానసేనానిగారి యుద్ధశాఖనుండివెంటనే ఒకకట్టుగావేరుపరచుటకు సాధ్యముకానట్టియు క్రిందరాబోవుపరలో ౧ వదానిలోచెప్పబడినట్టియు భాగములఅప్పగించబడును మరియుఈసభ్యునికి ఇప్పుడువైస్రాయిగారిచే స్వయముగా చూచుకొనబడుచున్నట్టి "డిఫెన్సుకో ఆర్డినేషన్" శాఖయు, దేశరక్షణకుసరిగా సంబంధించినట్టియు, ఇప్పుడుందేమూడియితరశాఖలకునుచెందనట్టియు క్రిందరాబోవుపరలో ఆరవభాగములోచెప్పబడినట్టియు ఇండియాప్రభుత్వముయొక్కయితరవిధులుకూడ అప్పగించబడును.

"ఈఏర్పాటువల్ల కాంగ్రెసునేను తెచ్చినప్రణాళికతోచేరుదనియు, అందువల్ల భారతీయాభిప్రాయమునకు ఇతరముఖ్యసంస్థలుకూడయు సమ్మతించినచో వైస్రాయిగారువెంటనే భారతీయాభిప్రాయనాయకులతో ఆలోచించి క్రొత్తజాతీయప్రభుత్వమునుఏర్పాటుచేయుటకై ప్రయత్నముచేయుదురనియు సార్వభౌమప్రభుత్వమువారు తలచుచున్నారు"

పరా

క్రిప్సుగారిపైలేఖయందుచెప్పినపరా ఈదిగువ ఇవ్వబడుచున్నది:

(౧) ఇప్పుడుదేశరక్షణశాఖచే చూచుకొనబడుచున్నట్టియు, ఇకమీదటిఫెన్సుకోఆర్డినేషన్ శాఖకుమార్చబడునట్టియువిషయములుఇవి: (అ) పబ్లికు గాయముందునుసంబంధములు-(ఆ)సేనలను నిరాయుధములనుచేసిపంపించివేయుట, యుద్ధానంతరము చేసేపునర్నిర్మాణము, (ఇ)సేనకును, నౌకాదళమునకును, విమాన దళమునకును, సివిల్ శాఖలకును, నిలవయుంచుకొనుటకును పంచిపెట్టుటకునుకావలసివచ్చెడి పెట్రోలియంపరిమాణముల లెక్కలన్నిటినీ వేసేటందుకు పెట్రోలియంఅధికారి-(ఈ) "ఈస్టర్న్ గ్రూప్ సప్లయికౌన్సిలు" అనుసంఘములో భారతీయులప్రతినిధినొకనిని చేర్చుకొనుట-(ఉ)సేనలయొక్కయు, వాటిపైఆధారపడియుండువారలయొక్కయు, భారతీయసైనికులబోర్డుల

చేయుట-యీ యాగ త్కేతములు-(ఆ). క్యాంటీన్ సంఘములన్నియు (బు) సాంకేతికములుకాన్ని లో న్ని విద్యాసంస్థలు, ఉదాహరణార్థము లారెన్సు స్కూల్సు, కె-జి-అర్-ఐ.యం స్కూల్సు, ప్రిన్సు ఆఫ్ వేల్సు రాయల్ ఇండియన్ మిలిటరీకాలేజి-వంటివి. (బూ) వీటలకు కావలసిన స్టేషనరీసామాన్లు, ప్రింటింగు, ఫారములు-(ౠ) అన్నివిదేశీయ రాయబారులవర్గములకును, విదేశీయ ప్రతినిధులకును, విదేశీయాధికారులకును స్వాగతమిచ్చి వసతులను ఏర్పాటుచేయుట.

(ఎ) ఇంతేగాక డిఫెన్సులో అర్థికేషల్ శాఖవారు దేశరక్షణకు ప్రత్యక్షముగా సంబంధించినట్టియు, ఇప్పుడుండ్రే విటికశాఖలోగాని చేర్పుటకు వీలుకానట్టియు అనేక గొప్పవిషయములను కూడ చూచుకొనగలరు. ఉదాహరణార్థము, నిరాశ్రయవిధానము, ఉపద్రవ భయమున్నచోటు లనుండి తేచిపోవుట, కిగ్నలులలో అర్థికేషను, అర్థికవ్యవహారము.

కల్నల్ జాన్సన్ గారి సూచన

(౩) కల్నల్ జాన్సన్ గారు దేశరక్షణనుగురించి ఈక్రింది సూచనచేసిరి:-

చిత్తుప్రకటనలోని "ఈ" అనుభాగమును వివరణచేయుటకై సార్వభౌమ ప్రభుత్వమువారు భారతదేశ రక్షణనుగురించి ఈక్రిందిసూచనను చేసినారు,

(అ) యుద్ధము (తిగాను, వైసాయి గారి కార్యసమితి సభ్యుడుగాను ప్రధానసేనాని చేయవలసినపనులు మినహా తక్కిన దేశరక్షణశాఖ భారతీయప్రతినిధియగు ఒక సభ్యునికి అప్పగించబడవలెను,

(ఆ) యుద్ధశాఖ, శాఖదానినిఏర్పాటుచేసి, దానికి దేశరక్షణశాఖ సభ్యునికి యివ్వకుండ మిగుల పెట్టినట్టి అనేకపనులను అప్పగించవలెను, అట్లుమిగిలించినపనులేవో వాటిపట్టికను ఒప్పుకొనవైనది. వాటికి మరికొన్ని ముఖ్యములైనపనులను, ఇప్పుడు డిఫెన్సులోఅర్థికేషనుశాఖ చూచుచున్నట్టియు, భారతదేశరక్షణను సంబంధించినట్టియు ఇతర ముఖ్యవిషయములతో సహా చేర్చబడును-

దేశరక్షణకు కాంగ్రెసు కార్యసమితి సూచనలు

(అ) దేశరక్షణశాఖను భారతీయప్రతినిధియగు ఒకసభ్యునికి అప్పగించవలెను. కాని యుద్ధమును జరిపించుటకు సంబంధించిన కొన్నిపనులు యుద్ధముజరుగుచున్నంతకాలము ప్రధానసేనానిచే నిర్వహింపబడవలెను. వారుభారతదేశములో సేవలుచేయు యుద్ధకార్యములకు అధిపతియై జరిపించుచుందురు. ఇందుకైనాను జాతీయమంత్రివర్గములో అసాధారణ సభ్యుడుగ నుందురు,

(ఆ) ప్రధానసేనానిగారి వశములో ఒక యుద్ధశాఖ ఏర్పాటుచేయబడును. ఈశాఖ ప్రధానసేనాని చేయవలసిన పనులను జరిపించును, అట్టిపనుల పట్టికయొకటి తయారుచేయబడి ఈ సూచనలవెంట చేర్చబడినది.

(ఇ) దేశరక్షణశాఖ సభ్యుని వశములో డిఫెన్సులో అర్థికేషల్ శాఖ ఇపుడు చేయుచుండేపనులతోసహా దేశరక్షణకు సంబంధించిన తక్కిన అన్నిపనులునుఉండగలవు.

క్రిప్సుగారి దేశరక్షణ సూచనలు

(అ) దేశరక్షణశాఖ భారతీయుప్రతినిధియగు ఒక సభ్యునికి వశపరచబడును కానియుద్ధమును జరిపించుటకు సంబంధించిన కొన్నిపనులు ప్రొత్తరాజ్యాంగము అమలులోకి వచ్చువరకు ప్రధానసేనానిచే చూచుకొనబడు చుండును, వారు భారతదేశములోనిసేన యుద్ధచర్యలను నడిపించుచుండుటయేగాక అందుకై కార్యసమితి సభ్యుడుగ నుందురు,

(ఆ) ప్రధానసేనాని గారిఅధీనములో ఒకయుద్ధశాఖ ఏర్పాటుచేయబడును- ఈశాఖ ప్రధానసేనానిచేయవలసినపనులను చూచుచుండును-అట్టిపనులపట్టిక ఒకటితయారైనది- అదిఇందువెంట చేర్చబడినది-

(ఇ) దేశరక్షణశాఖ సభ్యునిఅధీనమున దేశరక్షణశాఖలోతక్కినఅన్నిపనులును. ఇపుడుడిఫెన్సులో అర్థికేషల్ వారుచేయుచున్నపనులును అంతేగాక దేశరక్షణతో సన్నిహితసంబంధముగల ఇతరముఖ్యవిషయములును ఉండగలవు-

(ఈ) దేశరక్షణకుసంబంధించిన క్రొత్తవిధులు ఏవైనచేయవలసివచ్చినప్పుడుగాని పూర్వమునుండియున్నపనులను విభాగము చేయవలసివచ్చినప్పుడు వివాదమేదిగానికల్గినగాని, సార్వభౌమ ప్రభుత్వమువారు తీర్పుచేసెదరు- ప్రధానసేనాని సభ్యుడైయుండుయుద్ధశాఖజనరల్ హెడ్ క్వార్టర్సు నేవల్ హెడ్-క్వార్టర్సు, సేనయొక్క హెడ్-క్వార్టర్సు- అనువాటితో ప్రభుత్వమువారికి ఉండేసంబంధాల విషయములో బాధ్యతకలిగియుండును-

ఈసంబంధాలలో కుదిరినవిషయములు చేరగలవు:-

౧-జనరల్ హెడ్ క్వార్టర్సునుండియు నౌకాశాఖ హెడుక్వార్టర్సునుండియు,వైనికశాఖ హెడుక్వార్టర్సునుండియువచ్చే ప్రతిపాదనలన్నిటినిపరిశీలించి మంజూరుచేయుట

౨-పైజెప్పినమూడురకముల హెడ్ క్వార్టర్సుకును వెండి వచ్చునట్టి తేదావాటికి సంబంధించినట్టి యుద్ధసంబంధములైన అన్నివిషయములలో ప్రభుత్వవిధానమును వివరణచేయుట-

౩-అట్టిఅన్నివిషయాలలోను ఇండియాప్రభుత్వమునకును, సార్వభౌమప్రభుత్వమునకును మధ్యజరుగవలసిన ఉత్తరప్రత్యుత్తరములనుజరుపుట,

ఈహెడుక్వార్టర్సులకును, ఇతరప్రభుత్వశాఖలకును, రాష్ట్రప్రభుత్వములవనుగూర్చు అధికారిగ నుండుట-

కాంగ్రెసు సమాధానము

ఏప్రిలు౧౧వ తేదిన క్రిప్సుగారు ఆజాదుగారికి ఈక్రిందిలేఖను పంపినారు:-

"ఏప్రిలు-౨వ తేదిన సేరు తమకుతాము బ్రిటిషు ప్రభుత్వపక్షమున తెచ్చిన తాత్కాలికసూచనలనుగురించి కాంగ్రెసు కార్యసమితి యొక్క అభిప్రాయమును తెలుపుతీర్మానమును పంపినారు-ఈతీర్మానములో భవిష్యత్తునుగురించి చేసిన ముఖ్యములైనట్టియు, విస్తృతఫలితములు కలిగినట్టియు ఆసేసూచనలకు సమ్మతిప్పుకొనజాలమని తెలిపియున్నారు-ఈసూచనలను ఇంకనుపరిశీలించగా వాటినిగురించి మా అభిప్రాయము మరింతవాటు

[౭ వ పేజీ చూడుడు]

ఇండియాను ఖండించరాదని కాశ్మీర మతము.

సంస్థానశాసనసభలో ప్రధానమంత్రి ప్రకటన.

ఏప్రిలు ౮వ తేదినకాశ్మీర సంస్థానశాసనసభలో ప్రధానమంత్రిసర్. ఎన్. గోపాలస్వామిఅయ్యంగారు యీవిధముగాఉపన్యసించిరి:

"ఇండియాఖండితని ఒకే యూనియనుగా చేయుటకు కాశ్మీరసంస్థానము అమోదించును ఇండియానుఒకయూనియనుగాచేయుటకుగాను జరుగవలసినశాసననిర్మాణ కార్యమునకు కాశ్మీరసంస్థానముశక్తివంచనలేకుండ సహకారముచేయగలదు.

"బ్రిటిషుప్రతిపాదనలప్రకటనకు పూర్వమును మహారాజా గారుచేసినప్రకటన అందరికిని తెలిసినదే దానినిమనసంస్థానములో పార్టీలన్నీమాత్రమేకాకుండ తేశభక్తికలిగిఅభివృద్ధిని కాంక్షించు భారతీయులందరుఅమోదించినారు. కాశ్మీరమహారాజా గారు సోదరనరేంద్రులకుప్రస్తుతపరిస్థితులలో దారిచూపినారు.

"ఇండియాలోఒకయూనియనును ఏర్పాటు చేయుట తప్పకాలిక యొక్క- అవశ్యము-సార్వభౌమ ప్రభుత్వమునకు ఇండియాయూనియనుబద్ధమైవుండి, బ్రిటిషుడొమినియనుగనున్నపుడైనా కలిగియుండును. విదేశీవ్యవహారాలలోగాని, దేశవ్యవహారాలలోగాని ఏవిధముగాను బ్రిటిషు అధికారముక్రిందగాని, కామన్వెల్తు రాజ్యాలఅధికారముక్రిందగాని ఇండియావుండదుకాని, ఏరాష్ట్రమయినను ఈ యూనియనుతో సంబంధములేకుండ వేరుపడివుండుటకుగాని, అట్లువుండదలచిన ఇతరరాష్ట్రాలతోకలిసి యూనియనుగావుండుటకుగాని అవకాశమువిస్సందేహముగావున్నది. సంస్థానాలకుకూడ అటువంటిస్వాతంత్ర్యమిచ్చి ఇండియాదేశపు యూనియనులో చేరకుండవుండి తమసొంతయూనియనులను ఏర్పరచుకొనుటకు స్వాతంత్ర్యము యివ్వవలెనని కొందరుజలహాలుచేసినారు,

"ప్రత్యామ్నాయ ప్రతిపాదనలను అర్థిక, పరిపాలనాదివృశ్యభాగాలలోపరిశీలిస్తే, అవి అవరణయోగ్యములుకావని తెలియును. అందువలనఇండియాఒకేయూనియనుగాయేర్పడవలెనని మనకాశ్మీరసంస్థానం అభిలషించుచున్నది అందువలనఅట్టియూనియను నిర్మాణానికి కాశ్మీరసంస్థానముతోడ్పడితరువాతదానిలోచేరును. భారతదేశైక్యతకు భంగముకలిగేవిధానమును కాశ్మీరసంస్థానప్రజలుప్రతిఘటింతురు.

రాజ్యాంగనిర్మాణసంస్థలో కాశ్మీరసంస్థానమతరఫున ప్రతినిధులను శాసనసభ సలహాతోనియమించుటకు అసాధ్యముకాదు.

"యుద్ధముజరుగుచున్న కాలములో భారతప్రభుత్వవిధానము ఏవిసముగావుండునో తెలుసుకొనుటకు భారతసంస్థానాలు ఆతురతచెందుచున్నవి కనుక సంస్థానాలు భారతప్రభుత్వ పరిపాలనవిషయములో కలిగించుకొనకుండ ప్రేక్షకులరీతిగా చూచుచుడురాదలేవు.

"భారతదేశరక్షణవిషయములో భారతసర్వసేనానికాక, బాధ్యతగల భారతీయుని సభ్యునిగానియమింపదలచినారు యీ రద్భారత దేశరక్ష

ఆంధ్రవాఙ్మయ సేవాసమితి

(స్వ. వి.) సాల్యం

సుప్రసిద్ధకవులగు, శ్రీతోటకూర సత్యనారాయణరావుగారికు ఏప్రియల్ ౧౦తేదీ విచ్చేసి కేండులోజుండి కార్యస్థానమున తమఖండకావ్యములను నాటకములనువినిపించిరి. పలువురు సభ్యులు వారికవితాగోష్టికలవందించిరి. శ్రీసత్యనారాయణకవిగారు సమితిసభ్యులగుటయేగాక సమితిభాగ్యకీర్తికి అమూల్యములైనసలహాలనొసంగిరి. గ్రంధప్రచురణమునకై తమకేయూతకొసంగెదమనిరి- వాఙ్మయసేవకై విశాలదృష్టితో సాహిత్యరంగమును జర్గించుచున్న సభ్యులరచనలు, సమితికృషినిరశీలించి భావి కార్యక్రమునకై ఎంతయూ ప్రోత్సాహమొసంగిరి.

ఇ సమస్తభారతసంస్థానాలకుకూడా కావలసిన దేశసరక్షణశాఖపరిపాలనఏవిధంగావుంటుందో భారతసంస్థానాలు కనిపెట్టితిమను.

ఈసమయములో రాజకీయపార్టీనాయకులందరును ఏకగ్రీవముగా ఏకాభిప్రాయమునకొరవను వాటిని కాశ్మీరసంస్థానము బలపరచును.

యుద్ధనిర్వహణసందర్భములో దేశరక్షణ సభ్యుడును సర్వసేనాధిపతియొకలిసి సామరస్యముతోపనిచేయుట సాధ్యమనువిషయము.

ఈసమయమున ప్రపంచమంతటను యుద్ధము సాగుచున్నదికనుక, నేమిప్పుడు యుద్ధమంత్రివర్గ నిర్ణయాలను అమోదించి, దేశరక్షణ సందర్భములోజరిగేటి అన్నివిధాలకును సహకారము చేసెదము,"

భారతీయులకోరిక - బ్రెయిల్స్ ఫర్డుగారి సమర్థన

బ్రెయిల్స్ ఫర్డుగారు భారతీయుల కోరికను పూర్తిగా సమర్థించినారు - వీరు దీనిని గురించి వ్రాసిన వ్యాసమొకటి న్యూస్ క్రానికల్ పత్రికలో ప్రకటింపబడెను - దానిలో యిట్లున్నది.

"స్వరాజ్యము కొరకు గాంధీగారు కోరిన బ్రిటిషు ప్రభుత్వంవారంగీకరింపక సమాధానపడరు. భారత దేశరక్షణబాధ్యతను వహించవలసినవారు భారతీయులే. ఆబాధ్యతను వారికి వశపరచకపోతే వారికి సంతృప్తి కలుగదు. కలుగకపోతే అహర్నిశలు వేరచట్టపు ద్వారావారలు చాలాకుందా దేశరక్షణనిమిత్తము పనిచేయుటకును, అనేక అవరోధముల గురించుటకును వారు అంగీకరించరు. భారతస్వపరిపాలనాధికారమును పూర్తిగా భారతీయులకు వశపరచినయెడల వారు మనకు పూర్వకముగా తమవిధుల నెరవేర్తురు. దేశరక్షణ కార్యామంత్రి భారతీయుడుగా ఉన్నచో అతని ఆజ్ఞలను నెరవేర్చుట ఆంగ్లేయుల కిష్టమా? ఈ తెలుపు చర్మాల దురభిమానమిప్పుడు కూడా వదలదా? ఇది భారతీయుల ఆత్మగౌరవమునకు సంబంధించిన సమస్యగనుక ఇది వారికి ముఖ్యమైనది.

మధుర - విజాం గారు సుబేదార్ - బాలాజీలిట్లు వ్రాసినారు

మాతరవక్ - స్మారక గ్రంథము అచ్చు కాంతర్సరకముగా ప్రజలకు ఇచ్చునట్టి యుండెను - కానికాలదయ్యెను - ఇది చారిత్రక గ్రంథము - కావున కావ్య సాహిత్యము గా కోలమపేయున్నది - కావున యుద్ధానంతరము ఆదిపూర్తి కాగలదు

ప్రభుత్వ ప్రకటన శాఖవారిట్లు తెలుపుచున్నారు. —

హైద్రాబాదు సివిల్ సర్వీస్ క్లాసు నియమాలలో ఈ క్రిందిమార్పులు చేయబడినవి - అభ్యర్థులవయస్సు ౨౦కు ౨౪కులోపల నుండవలెను - ఏదైనా విద్యాపీఠపు డిగ్రీలవారివయస్సు ౨౫వరకుండినను అనుమతింపబడును - ఇదివరకులో పరీక్షకు ఏడు పత్రములుండెను, ఇకముందు మూడుండును - అవేవనగా

(౧) ఇంగ్లీషు వ్యాసరచన, ౧౫౦గుణములు.
(౨) ఉర్దూ ,, ,,
(౩) ఉర్దూనుండి ఇంగ్లీషుకర్జుమ ౧౨౦ ,,
(౪) ఇంగ్లీషునుండి ఉర్దూకుతర్జుమా ౧౨౦ ,,
(౫) ప్రస్తుతసమస్యలు ఇంగ్లీషులో ౧౦౦ ,,
(౬) ,, ఉర్దూలో ,,
(౭) సైన్సులో సాధారణవిషయాలు, ఉర్దూలోను ఇంగ్లీషులోను ,,
(౮) ప్రస్తుతసమస్యలు - మౌఖిక పరీక్ష — ౨౦౦ ,,

ఖాస్గీబళ్ల గష్తీలో మార్పు

హైద్రాబాదుప్రభుత్వమువారిట్లు ప్రకటించుచున్నారు.

విద్యాశాఖవారి సిఫారసుపై హైద్రాబాదు ప్రభుత్వమువారు ఖాస్గీబళ్ల నియమావళిలో ఖాస్గీ స్థానమువారు ఈ క్రిందిమార్పులు చేసియున్నారు

ప్రైమరీ, మిడిల్ స్కూల్ సను స్థాపించుటకై ప్రభుత్వమువారి సెలవుతో ఇకఅవసరములేదు కానిహైస్కూలుకుమాత్రము సెలవు అవసరమైయున్నది.

అయితే ప్రైమరీమిడిల్ బళ్ళను స్థాపించువారి క్రిందివిషయాలకు బద్ధులై యుండవలెను - వారు బళ్ళను స్థాపించిన ౧౫దినములలోగా విద్యాశాఖలో నిరక్షరసంబంధాధికారికి అసంగతి తెలుపవలెను; ఒకనిబద్ధమగు ఫారంప్రతిలోపల ఆపాఠశాలయొక్క ఉద్దేశములు - చెప్పించేపాఠాలవివరాలు మరియితరవిషయాలతో వ్రాసిపంపవలెను - ఏటేటబడిలో నిపిల్లలసంఖ్య కూడా అధికారికి తెలుపవలెను. పాఠశాలనువేర్పాటుచేయుటలో ప్రభుత్వగారియొడలవారికుటుంబమునెడను వారి ప్రభుత్వముపైనను ఏవిధమైనభక్తి రాహిత్యము లేనట్టివిగా నుండునట్లు చూచుకొనుట ఒక ముఖ్యమగుషరతు - ప్రజలలో ఎక్కరికి శాఖీమా వాలకు బాధకలిగించే అన్ని విషయాలను కూడా పాఠ్యప్రణాళికనుండి తొలగించవలెను - ఖాస్గీబళ్ళన్నింటిని విద్యాశాఖవారు తనిఖీ చేయుటకధికారముకలవారై యున్నారు - ఖాస్గీబళ్ళఅధికారులు ఆ తనిఖీలకు సర్వవిధాలా సౌకర్యాలు కలిగించవలసియుండును -

ఖాదీప్రచారానికి గాను హైద్రాబాదు రాష్ట్రములో చాలాఅవసరమనియు అందుచేత ఒకలక్ష రూపాయలచందా కావలెననియు రావ చంద్ర రావుఅంతు గారు పత్రికాప్రకటనచేసియున్నారు. ఒక్కొక్క అణా పాయి రసీదులు ముద్రించినారు. మటపల్లిలో చాలాగొప్పఖాదీ పరిశ్రమజరుగుచున్నది ఈ లక్షరూపాయిలుకనూ లైనపిదప అఖిలభారత చరఖాసంఘముయొక్క శాఖ ఇచ్చటయేర్పాటుచేయబడును.

సికింద్రాబాదులోని ప్రావిడెన్షియల్ బెంకు కద్ద ఒక "పెద్దమనిషి" ౩౭౦ రూII విలువగల సొమ్ములనుచూపించి మూటకట్టి సీలుచేసినాడు. ౨౫౦రూII అప్పుతీసుకొన్నాడు. ఆమూటనుబట్టలకొట్టియుతనిచెప్పి మాష్టలూను మూట్లతో పూర్తిగాలటుకంటి పేరోక మూట పెట్టితిచ్చినాడు. బాకీచెల్లించేకోలము దాటిపోగా బెంకువారుమూటవిప్పిచూడగా అందు గాజుపెంకులుండెను. పోలీసువారు విచారించుచున్నారు.

గుల్బర్గా అఫ్జల్ తాలుక్దారు తప్పుసమదంతులు వ్యాపింపజేయువారికి యుద్ధరక్షణ శాసనము ప్రకారము జెయిలుశిక్షవిధింపబడునని ఆజిల్లాలో ప్రకటించినారు. గుల్బర్గాలో సైన్యమునిండియున్నదనియు కొన్ని ప్రజలయి ప్లనులాగుకొని పైన్యాని కిప్పించుకనియు వదంతులు వ్యాపింపజేసినారనియు అవన్నియు శుద్ధ అబద్ధమనియు వారుప్రకటించినారు.

హైద్రాబాదులోని ఉస్మాన్ గంజ్ లో గోధుమలను కర్తకులు అమ్మకుండా దాచియుంచినారని పోలీసువారితో కొంపరుమొరపెట్టుకొనిరి - అందుపై ధరలనిర్ణయసంఘమువారువచ్చి కర్తకులనుండి కావలసినవారికి గోధుమలనునిర్ణయింపబడిన ధరలకిప్పించిరి.

నాందేడు ఉస్మాన్ షాహి మిల్లుపని వారియెడ సానుభూతిని ప్రకటించుటకై సికింద్రాబాదులో డాక్టర్ లతీఫ్ సయీదు గారి అధ్యక్షతలో వాల్డ్రెల్ హాలుజరిగెను. డాక్టర్ జై సూర్యనాయుడు బి. రామకృష్ణారావు, ఆర్ నారాయణరెడ్డి కాంగ్రేస్ అలంకరాజల్ హాసన్ లతీఫ్ మున్నగువారు మాట్లాడిరి.

అధ్యక్షులు తమ ప్రారంభోపన్యాసములో మిల్లుకార్మికులు చాలాఉత్తమంగా ఉన్నరనియు వారి గెంత్రపొద్దులను చేసినను న్యాయమార్గమును వదలరనియు, ఈ కార్మికసమస్య కేవలం హిందూ లేక ముస్లింల సమస్య ఎన్నటికిని కాదనియు ఇది సమిష్టిసమస్యఅనియు, ప్రజలుఈకార్మికులకు సర్వవిధాలా సహాయముచేయవలెనని ఉపన్యసించిరి. తర్వాత కొన్ని తీర్మానములు చేయబడెను అందొకటి యిది.

ఉస్మాన్ షాయి మిల్లుకార్మికులయొక్క దుస్థితోను సానుభూతితోను వర్తించవలసినఅవసరముగలదు వారిసమస్యను పరిష్కరించక అవసరము గాఅలోచనము చేయుచున్నారు. కార్మికులను మిల్లువారును పోలీసువారును భయపెట్టుచున్నను వారుశాంతముగాయుండినందులకు వారిని అభినందించుచున్నారు. నాందేడుజిల్లాఅధికారులు కార్మిక నాయకులకొందరిని జిల్లానుండి వెళ్లగొట్టుట చాలావిచారకరము అని ఈసభతీర్మానించుచున్నది.

రెండవ తీర్మానము ద్వారా ఈ క్రిందివారము మంత్రిగారివద్దకువెళ్లి వారితో సంగతి సందర్భములను తెలిపి యీసమస్యను వెంటనే పరిష్కారమును సల్లుప్రయత్నము చేయుటకు కోరబడెను.

సభ్యులు - అధ్యక్షుడు, యం. నరసింగరావు, బి. రామకృష్ణరావు, బి. యజ్ఞ. కే. కటరావు, ఖాజీఅబ్దుల్లఫార్ ఖాన్ గారలు.

కవి ప్రెల్ నాడు నవాబ్ అఖిల్ జంగు బహాదరు గారు హైద్రాబాదుస్టేటుబెంకు ప్రారంభోత్సవము కావించిరి - ఆసందర్భములో వారిట్లు ఉపన్యసించిరి "మహామాత్యులు ఢిల్లీకివెళ్లియుండుటచేత వారిస్థానములో నే నీకార్యమును నెరవేర్చుచున్నాను - ఈబ్యాంకు ప్రజలకు చాలా ఉపకారిగా నుండును - ముఖ్యముగా కర్మాగారాలకు - వ్యాపారపరిశ్రమలకు వృద్ధికలిగించును - దీనిద్వారా సర్కారీపైకము ఎక్కువవ్యాప్తిలోనుండును - అప్పులిచ్చుటలో సహాయపడును ఈబ్యాంకులో సర్కారీపైకము నూటికి౫౧ పాలుండును - లాభమునూటికి ౫ కంటె యూపాయిలు పైదాటికి కాకుండు లభించునట్లు సర్కారువారు పూచీపడియుందురు - అందుచేత వ్యాపారులు ఇందుఎక్కువగా పాల్గొనవలెను - మహాఘనత ప్రభువుగారికాలములో ఎన్నిదొరలభివృద్ధులు కలిగినవి - అందిటికంటె ముఖ్యమైనది - మహాఘనత ప్రభువుగారు చాలా చాలాసంవత్సరాలు మనరాష్ట్రమును పాలించుచుండగలందులకై ప్రార్థించుచున్నాను"

౧౧ఏప్రెల్ నాడు సబ్సిడరీలకూ ఆనసీ ఆర్. పీ - అధికారి పత్రికాసంఘమువారితో మాట్లాడుచు విమానదాడులనుండి హైదరాబాదునగరమింతవరకు అపాయస్థితిలో లేకుండెననియు ముందు ఆలోచన మనముచేయవలెననియు తెలిపిరి. ఈ పురక్షణలుమూడువిధాలు - ఒకటిదాడికిపూర్వము రెండవది దాడికాలముందలిపని - మూడవది దాడితర్వాతిపని - ఈపనులకు గాను ౬౦౦౦మంది కావలెను - అగ్నిజ్వాలలను అర్పుటకు పూర్వముండినసంఖ్యకంటె రెండంతలు హెచ్చుసంఖ్య ఏర్పాటుచేయనైనది - బాంబులనుండి రక్షించుకొనుటకు హైద్రాబాదుకొత్తగూడా సికిందరాబాద్ వరంగల్ ఖమ్మము స్థలములలో గుంతలుత్రవ్వుట మున్నగు రక్షణకార్యాలను సిద్ధము చేయుచున్నారు -

సర్ త్రిప్పుగారి రాయబారము వ్యర్థమైనదని విన్నతర్వాత హైద్రాబాదుభావిరాజ్యాంగ సంఘాధ్యక్షులైన సర్ మహమ్మదు యూఖూబు గారిట్లని "నా అభిప్రాయమునకే కలిగింది - కాబట్టి రాజ్యాంగములోనున్న పార్శ్వ్యములో ఉండు ప్రజాపాలన పద్ధతి హిందూస్థానానికి పనికిరాదు"

సిటీకాలేజీలో శిక్షణనుపొందగోరే వారికి బహాయుద్దీన్ గారు గుర్లాంవిద్యాశాఖ మహాత్మీయింగా ఏర్పాటైనారు -

సికింద్రాబాదుజిల్లా న్యాయస్థానము మున్సిఫ్ కచేరీకు ౧౩ఏప్రెలునుండి ౧౩ తారీఖువరకు సెలవులీయబడును -

హైద్రాబాదునగరములో ౧౫ఏప్రెలు తర్వాత రెండ్లిగోరంటాల తుక్కువాడులలో విద్యుద్దీపాలు హెచ్చు గాబయ్యబడవు - లోటులలో పెట్టబడిన విద్యుద్దీపాలన్నీ తీసివేయబడును. దుకాణాలవారు ప్రకటనార్థము ఎక్కువగా పెట్టుకొన్న విద్యుద్దీపాలన్నీ తీసివేయబడునని ప్రభుత్వమువారు ప్రకటించినారు -

రష్యాలక్ష్మి యుద్ధంలో ఉర్దూగ్రంథాన్ని హైద్రాబాదుఅకాడమీవారు అచ్చువేసినారు - గులాంహైదర్ అనువారు వ్రాసినారు - ఇది బ్రిటిషుప్రభుత్వానివ్యతిరేకంగా ఉన్నందున దీనిని హైద్రాబాదురాష్ట్రములో నిషేధించినారు.

యుద్ధకాలముకొంటుయిప్పటికి ప్రభుత్వకార్యాలను కట్టుటను అభివిధించుటకు సంబంధించిన అభిప్రాయం గారు రాజాధరకర్ణగారు వ. మహీధరయాగుని ఏర్పాటైయుండిరి - నూతనకొత్తనిర్మాణాలను అవసరమగు భూమిగరానురాను ఎక్కువగావచ్చుననియు అందుచేతనిప్పుడే కొనిపెట్టవలెననియు అభిప్రాయమిచ్చిరి - తదనుసారముగా ఈ క్రిందికచేరీలకు స్థలముకొనుటకుగాను ఈ క్రింది మొత్తాలు ప్రత్యేకింపబడినవి -

కార్యదర్శిశాఖలు (కొతమదీలు) ౫౦ లక్షలు - ప్రధానటపాశాఖ ౧ లక్ష ౨౦ వేలు - వైద్యమువకఇండ్లు౫లక్షల - నగరకొత్వాలీకచేరీ ౬ లక్షలు - నగరన్యాయశాఖలు ౨లక్షల౭౦వేలు జనానాఆసుపత్రి.

ఏప్రిలుకాతేదీని నాంరాష్ట్రాంధ్రమహాసభ కార్యకారీ సభ జరిగినది - వరంగలులో జరుగబోవుతొమ్మిదవ మహాసభకు జిల్లాసంఘములుగూడా వారిపేరుసూచించినందున శ్రీమతి రంగమ్మ ఓబుల్ రెడ్డిగారే ఏకగ్రీవముగా అధ్యక్షురాలుగా ఎన్నుకోబడిరి.

ఆయుర్వేదధర్మవైద్యశాలలొకరగిన సాంవత్సరిక నివేదిక

సికింద్రాబాద్ ఆయుర్వేదధర్మవైద్యశాల కార్యనిర్వాహకవర్గమువారు వైద్యశాలయొక్క ౧౯౪౧ సాంవత్సరిక నివేదికను సంతోషపూర్వకముగ నివేదించుచున్నారు. ఈసంస్థనిరవధికాభివృద్ధిగాంచుచు అనేకలోకులకు ఉపకారియగుచున్నదను టనిస్సంశయము. రోగులయొక్క సంఖ్యయందును ఆర్థికస్థితియందును సంతృప్తికరముగనే యీసంవత్సరము గడిచినదని చెప్పవచ్చును. గతసంవత్సరము రోగులసంఖ్య౧౪౦౦౦ వుండగా యీసంవత్సరము ౨౭౦౦౦వరకు పెరిగెను, అనగా మొత్తము నూటికి ... పెరుగుదల.

ఆర్థికముగ ఈసంస్థపూర్తిగా సహాయముపైన ఆధారపడియున్నది. చందాలవిరాళములుమాత్రముగా రూII౧౧౫౧ - ౧౪ - ౮ వచ్చెను. ఇందులో ... కలసియున్నది. ఈ సంవత్సరములోపు రూ. ౬౩ - ౪ - ౩ నిలువయున్నది. ...

ఈఅంశములనుబట్టి యీసంస్థదీనులకెంతసహాయకారియగుచున్నదో తెలియుచున్నది - వెనుకటివలెనే ముందుకూడ ప్రజలు ద్రవ్యసహాయము చేయుచు యీసంస్థయొక్క సేవకు మంచి సేవచేయుచు అందరి సేవలనుపొందునట్లుచేయుటలో మీకు సహాయమొసగెదరని విశ్వసించుచున్నాము. ప్రభుత్వగ్రాంటుధనమునకై చాల కృషిచేయుచుంటిమి - ఇంతవరకును ఫలప్రదముకానందులకు చాలచింతిల్లుచున్నాము - కాని యీసాధ్యమైనంతవరకు ప్రయత్నలోపముచేయమని మనవిచేయుచున్నాము.

శిలావర్షోపద్రవనివారణ

హైదరాబాదునగరము, నాంపల్లిలో, ... శ్రీ అన్నపూర్ణమ్మగారు అనువారు తమకు రాళ్ళవర్షమువల్లనైయుండు ఉపద్రవములు కలుగకుండ నివారణచేయుటకై మంత్రశాస్త్రమునందలి ప్రక్రియఒకటియున్నదనియు దీనిని పరీక్షించిచూడవలచినవారలు కేవలము మంత్రశాస్త్రగారి ... మాత్రము ధరించువారువచ్చి ఈక్రియను పూర్వమునంతరము ప్రతిఫలము లేకుండచేయగలరని తెల్పుచున్నారు - కావలసినవారు పైనచెప్పిన అడ్రసువారికి జాబువ్రాసి తెలిసికొనవచ్చును.

భారతదేశమునకు జపాను ప్రధానిబెదరింపు

బ్రిటిషువారిని వెడలగొట్టనిచో భారతదేశమునకు వినాశనము సంభవించునని జపాను ప్రధానిగావించిన బెదరింపును విమర్శించుచు అండమదను టైమ్స్ గ్రాఫు పత్రికయిట్లు విమర్శించినది.

చీనాలో బ్రిటిష్ వారిఅధికారముగాని - మరేవిధాధికారముగాని లేదు. ఐనను జపానువారు చీనాపైనెందు దండయాత్ర చేసినారో? ఈవిషయమును భారతీయులు గ్రహింతురు. బ్రిటిష్ వారు వెళ్లిపోయినచో భారతదేశమునుజయించుట సులభమగునను ఉద్దేశ్యముతో జపానుప్రధాని యిట్లనుచున్నాడని భారతీయులు గ్రహింతురు, జపాను క్రిందికి వెళ్ళినవారికష్టములు చెప్పశక్యము కావు. తూర్పుఆసియా దక్షిణఆసియాకలను విషయముల జపానుఎప్పటికప్పుడు ... లేదు.

భారతదేశ సమస్య

హాలిఫాక్సు ప్రభువు ఉపన్యాసము

ఏప్రిలు ౭వ తేది రాత్రి న్యూయార్కు పురమందు జరిగిన ఒక బహిరంగసభలో హాలిఫాక్సు ప్రభువుగారుపన్యసించుచు ఇండియాలో రాజకీయ పార్టీ నాయకులతో క్రిప్సుగారు జరుపుచున్న రాయబారాలనుగురించి యిట్లు చెప్పిరి:

"ఇప్పుడు ఇండియా బ్రిటిషుమిత్రమండలితో కలిసి శత్రువులతో యుద్ధము చేయుచున్నది. భారతీయులు మనఃపూర్వకముగా మిక్కిలి ప్రశంసనీయముగాను తమంతటతామే యుద్ధకార్యాలను జరుపుచున్నారు. చాలమంది భారతీయులు ఆకాశసేనలో చేరారు. ఇప్పుడు ఇండియా లోని సేనలో ౧౦ లక్షలమంది సైనికులున్నారు. ఆయుధములపరికరములు అధికముగా తయారు చేయబడినకొలది ఇండియాలో సైనికుల సంఖ్య అధికముతో నుండును. నావికాదళములోను విమానదళములోను కూడ హెచ్చుమంది చేరుచున్నారు.

"ఇండియాలో అన్ని రాజకీయపార్టీలలోను కాంగ్రెసు పార్టీ మిక్కిలి గొప్పది. కాంగ్రెసుసంఘములు దేశమందంతటను చాలకట్టుదిట్టముతో పనిచేయునవి. కాని ఇండియాలోని ౪౦ కోట్లమంది ప్రజలలోను కాంగ్రెసువారి సంఖ్య మిక్కిలి తక్కువగా నున్నది. ౮ కోట్లమంది భారతీయులకు కాంగ్రెసు ఒక్కటే ప్రతినిధిసంఘము అను వాదమును తక్కిన పార్టీలవారందరూ కూడా తిరస్కరించినారు. ఇండియాలో ౯ కోట్లమంది కాంగ్రెసుయొక్క ప్రాతినిధ్యమును అంగీకరించరు.

"కాంగ్రెసువారు ఇండియాలో యేర్పరచదలచిన రాజ్యాంగవిధానములో సంస్థానాధిపతులున్ను సంస్థానాలప్రజలున్ను కూడ చేరుటకు చాలా చిక్కులున్నవి. ఇంగ్లాండురాజుగారికి సంస్థానాధిపతులకు యిదివరకు ఒడంబడికలు కలిగినవి. వీటిని మార్చుటకు సంస్థానాధిపతులకు యిదివరకు ఒడంబడికలు జరిగినవి. వీటిని మార్చుటకు సంస్థానాధిపతులతో రాయబారములు జరుపవలెను. ప్రభుత్వమువారు నిరంకుశముగా యీ ఒడంబడికలను రద్దుచేయుట వారి న్యాయసిద్ధాంతములకే విరుద్ధము.

"పెద్దపార్టీలవారు యుద్ధములో సహాయము చేయకపోయినను తక్కిన పార్టీలవారు పెక్కుకోట్లమంది సహాయము చేయుచుందురు. జపానుదాడిలో వారు యీ పెద్దపార్టీలవారికి తీసిపోరు.

"బ్రిటిషు ప్రభుత్వమువారిదివరకు ఇండియాలో తప్పులను చేసినమాట నిజమే. అని మేము ఒప్పుకొనుచున్నాము. వారుతప్పులను చేయుచేసినది యిప్పుడేదియుండునానినిశ్చయము. కానీ ఆ తప్పులనుచేసినందుకు వారికిప్పుడు పశ్చాత్తాపము కలిగినది. ౧౯వ శతాబ్దములోని ప్రభుత్వవిధానము ౨౦వ శతాబ్దములోను, ౨౦లోనివిధానము ౨౧లోను ఇండియాలో నేకాదు, యేదేశంలోనూగా జాలదు."

క్రిప్సుగారి సూచనలగూర్చి సర్ యస్. రాధాకృష్ణ అభిప్రాయము

ఏప్రిల్ ౧౧ వ తేదిన కంగ్రీయుకుల విశ్వవిద్యాలయ పట్టప్రధానసభయందు దుపన్యసించుచు సర్ ఎస్. రాధాకృష్ణన్ గారు చెప్పిరి. సర్ స్టాఫర్డు క్రిప్సు సూచనలనిషయమై యిట్లు చెప్పిరి:—

"క్రిప్సుగారి సూచనలలో కొన్ని సంతృప్తికరముగానున్నను, దేశ విభజనమును ప్రోత్సహించు సూచన చాలఅసంతృప్తికరమైనది. బ్రిటనుపై పెట్టబడిన ధర్మకర్తృత్వభారము, అనగా భారతదేశమును స్వతంత్రమైనదిగానూ, ఏకమైనదిగాను చేయు కార్యభారమును భంగము కలిగించును. దేశవిభజనమును ప్రోత్సహించుటతో ౧౫౦ సంవత్సరముల కృషి బుగ్గిపాలగును."

ఉపాధ్యాయుడుకావలెను

తాలూకా మొలుగులోని కణపురము గ్రామములో విద్యార్థులకు ప్రైవేటు చెప్పుటకుగాను తెనుగు, ఉర్దు, ఇంగ్లీషు మూడుభాషలు తెలిసిన ఉపాధ్యాయుడు కావలెను. బి. ఎ. కాని ఎఫ్. ఎ. కాని పరీక్షలిచ్చి విద్యచెప్పు అనుభవము కలవారు కావలెను. ఇంగ్లీషు, ఉర్దు బాగా తెలిసియుండవలెను. తెనుగులోకూడ మంచిగాబోధించుశక్తి ఉండవలెను. ఖుర్దాము, తీరు రెండునెలలు మాత్రమే కావలెను. జీతము భోజనవసతులేర్పాటు చేసి నెలకు ౩౦ రూ. హాలీలియ్యబడును. అభ్యర్థులు గోలకొండపత్రికా మేనేజరుతో స్వయముగామాట్లాడవలెను. వారే నిర్ణయము చేయుదురు.

స్థానిక వార్తలు

నాగరసులక్షణ

హైదరాబాదు పురపాలకసంఘవారిజతగానిట్లు ప్రతిరోజు ప్రకటనచేయుచున్నారు. గా ఖుర్దామునుండి నగరములోని ౧౩ వార్డులలో వార్డునకొకటియిచ్చుట గుటకటకలు ఏర్పాటుచేసిరి. ఈ నియమ్యబడును ౧౦౦ మందివరకు చేర్చుకొనబడుదురు. అభిలాషులు బల్దియాకచ్చేరిలో ఏ.ఆర్.పి. మొయినింగు సెంటరుయొక్క చీఫ్ ఇన్స్పెక్టరుగారికి వ్రాసికొనవలెను.

... ...

శ్రీకృష్ణదేవరాయాంధ్రభాషానిలయము వారు కోఠిలో శ్రీ రాజాబహద్దరు వెంకట్రామారెడ్డిగారి చిత్రపటమును బహిరంగపరముగ నొకఉత్సవము చేయదలపెట్టినట్లు తెలియవచ్చుచున్నది.

... ...

౧౭వ ఏప్రిలు వాదు తెనుగు రాత్రిభాగములలో నగరవాసులు బాంబులనుండి రక్షించుకొను పద్ధతి రేడియోలో తెలిపెదరు.

... ...

బొంబాయి టాఫ్ కీన్ సంస్థ యజమాని కన్నల్ సోఢీగారు త్వరలో హైదరాబాదు ప్రభుత్వవైద్యశాఖనాలంగా కత్తురనియు, ఇప్పుడు వాజంగాఉండే డాక్టరు వాజ హైదరలీగారు వైద్యకళాశాల ప్రిన్సిపాలుగాపో యెదరనియు "దక్కన్ క్రానికల్" పత్రికకు తెలియుచున్నది.

... ...

శివాజీజయంతి హైదరాబాదులో ఏప్రిలు ౧౯వ తారీకునను విద్యారణ్యస్వామి జన్మదినోత్సవము ౧౭వ తారీకునను జరుపబడును. హిందూ మహామండలి ప్రధానకార్యదర్శియగు వై.డి. జోషీగారు ఈ ఉత్సవములను జరుపుటకై హిందువులకు విజ్ఞప్తిచేసినారు.

... ...

మ-ఘ-వ. నిజాంప్రభుప్రుగారు ముసల్మాను బాలురకై అనాథాలయము నొకదానిని కట్టించుటకుగాను రూ ౨౫౦౦౦లను ఈదుగా కట్టించుటకుగాను రూ ౫౦౦౦లను మంజూరుచేసినారు.

... ...

కీ॥శే॥ బాముజునాయక్ గారి చిత్రపు టాకిటి పును హిందూ పారస్యకోశ్యసమితివారు ఏప్రిలు ౧౫వ తేదిన జరుపదలచినగరపు కొత్వాలుగారికిని, ప్రధానమంత్రిగారికిని అనుమతికొరకై వ్రాసికొనినారు.

... ...

పోలీసుశాఖ జడ్జిగారైన బాబాజీగారిని దీవానీయాదిజడ్జిగా మార్చిరి.

వాజిద్ హుసేన్ సాహెబ్ గారు యాద్గిరుకు న్సిఫ్ గా నియమింపబడినారు.

... ...

ఆలీరజా అనుపవాసదర్శలు శాంతి భంగకరముగా కనబడుచున్నందున హైదరాబాదు ప్రభుత్వమువారుఆతనిని తమరాజ్యమునుండి తొలగించిరని తెలియవచ్చినది.

... ...

[స్వ. వి.]
౭ ఖుర్దాదు ౫౧ ఫ.

హైదరాబాదులోని టపాల్ శాఖ అధ్యక్షుల ను వేకియాంగ శాఖనుండి కొన్ని గస్తీలు జారీ అయినట్లును అందు, "రాజకీయములకు సంబంధించిన కరపత్రములు, పాకిస్థాన్ చిహ్నములు గాని లేదా జిన్నాఫోటోగాని ఉన్న యెడల వానిని పట్టుకొనవలసినది" అనియున్నట్లు తెలియుచున్నది.

... ...

శాంతిరక్షణ సమితిలు ఆయా వాడలలో ఏర్పడుచున్నట్లుగానే కాచిగూడెంలో డాక్టర్ మెహతాగారి ఇంటిలో కాని గ్రహములయందున ఒకకమిటీయేర్పరుపబడెను. కాని అందు కొందరు మరాఠీవారిని చేర్చుకొనవలెనన్నట్లు తెలియుచున్నది ఈ భేదాభిప్రాయమునకు కారణమేమనగా ముఖ్యముగా వీదుల వెంటబోయే తక్కిన వారి అందరు సాధారణముగా తమకుల భింపనని తెలుసుకొని యిట్లు చేయుచున్నారు.

... ...

Golkonda Patrika

Volu 16 — No 41 | *Published on every Monday and Thursday — Hyderabad Dn.* | 16—4—1942

దేశరక్షణశాఖలో అల్పాంశమును మాత్రము కాం(గెసుకిచ్చు సూచన

[illegible]

కానివది—అందువల్ల మేమిదివరకు సూచించినట్లు వా టిని మేమంగీకరింపజాలమని మరల చెప్పవలచినా ము—కార్యసమితివారి తీర్మానములో మేమెంతో శ్రద్ధతో ఆలోచించినతర్వాత ఆసూచనలను గురించి మేముచేసిననిర్ణయములు తెలుపబడి యున్నవి.

[illegible]

ఒప్పుకొంచిరి— ఆమంత్రివర్గములో భారతీయ సభ్యులోకరుండును— మాదృష్టిలో ప్రథమమని పించినవిషయము భారతదేశరక్షణను సత్పటించు [illegible] సంకల్పబద్ధమును జేసి దాని నుండి [illegible]

[illegible]

హాలిఫాక్సు ప్రభువుగారికి నెహ్రూగారి సమాధానము

బెదరింపులకు మేము లొంగము

ఢిల్లీ, ఏప్రెలు [illegible]

పండిత నెహ్రూగారిట్లు ఒక ప్రకటనచేసి నారు—

పత్రికల ధోరణి

[illegible]

యాకు యొందుకుపంపవలెను? బ్రిటిషువారు ఇండియాదేశములో చా—అభివృద్ధిని కలుగచేశారని హాలిఫాక్సుప్రభువు చెప్పినారు. వీరిగారిచేసి లోనే వివాదించుము మామాటయుక్తమైనదావుంచే మంచిది— మాశక్తికొలదినట్లు మేము పనిచేయుచు కష్టసుఖాల ననుభవించుచును ఇండియాకు సంపూర్ణస్వాతంత్ర్యము వచ్చితీరవలెను— స్వరాజ్యముకొరకు ప్రాణాల నర్పించుటకుకూడా మేము వెనుదీయము. భారతప్రజలను తప్ప మరెవరికీ కూడా మేము లోబడము.”

జపాను, భారతదేశానికి స్వాతంత్ర్యమివ్వదు

ఢిల్లీలో నెహ్రూగారి ప్రసంగము

ఢిల్లీలోని ఓల్ట్ ఢిల్లీలో నిన్నరాత్రి జరిగిన బహిరంగ సభలో ఉపన్యసించుచు కాకినాడమీదను, విశాఖపట్టణముమీదను జపానువిమానాలదాడిని గురించి నెహ్రూగారిట్లు చెప్పిరి:— “విదేశీయులు మన దేశముమీదికి యుద్ధానికివచ్చినప్పుడు వారినిప్రతిఘటించుట నాకు ముఖ్యకర్తవ్యము—సేనచేతులుముడుచుకొని ఎట్లుకూర్చుండగలను’ మేముఇండియా [illegible]

[illegible]

ఉన్నారు—ప్రపంచపరిస్థితులు ఇండియామీదనే ఆధారపడియున్నవి— కాంగ్రెసువారు దృఢవిశ్వాసముతో తమపద్ధతిగా ఉంటేత్తు—ఇండియాకుస్వాతంత్ర్యముతప్పకుండా లభించును—

బహిరంగసభకై యత్నము-దానిఫలితము

అ(శ్రా)ఫ్ బల్దాజిల్లాషర్కి—తాలూకా ఏదులాబాదువాస్తవ్యులగు శ్రీ—కే—సుదర్శనముగారు ఏదులాబాదుగ్రామమునందు విద్యాభివృద్ధి, గ్రంథాలయోద్యమముగురించి బహిరంగసభ జరుపుటకు అలిఖ్ పోరముద్వారా అ(శ్రా)ఫుబల్దా తాలుకా దారుగారికి [illegible] తెలిపిరి. అవ్వల్ తాలుకా దారుగారు సభాసమావేశకర్తకు దిగువవిధముగా [illegible] ద్వారా తెలిపినారు—

“బహిరంగసభా సమావేశసందర్భములో ఉపన్యాసాలు పంపినదరఖాస్తు విషయములో పోలీసువారివలననోదెలు [illegible]

ఇట్టిదరఖాస్తు సభాసమావేశమునకు [illegible] రోజులముందు రావలసియుండెను— సభాకార్యక్రమముయొక్క ప్రతికూడా పంపవలెను.”

ఎన్నికలు

హైదరాబాదు [illegible]

ఈరోజు సాయంత్రము హైదరాబాదు [illegible] ప్రతినిధుల సమావేశమై దిగువప్రకారము ఆంధ్రమహాసభ స్థాయిసంఘసభ్యులను ఎన్నుకొనిరి:—

శ్రీ—శ్రీనివాసరెడ్డి గుండవరముహనుమంత రావు [illegible] రామకృష్ణారావు [illegible] [illegible] అక్కినపల్లి [illegible] రావు ఎల్లాప్రగడసీతాకుమారి.

శ్రీమాదిరాజు రామకోటేశ్వరరావుగారు ఆ ధ్యక్షులుగా ఎన్నుకొనబడినటుల వ్రాయబడినపత్రయుసంఘములో [illegible] ప్రతినిధులకు చదివి వినిపించబడెను—

(కిప్సు)గారి ప్రయాణము

(కిప్సు)గారు ఆదివారమునాడు ఢిల్లీనుండి కరాచికిప్రయాణమై ఆనాడే అక్కడనుండి లండనుకు వెళ్లిపోయిరి—

Printed and Published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press Hyderabad Dn. Editor S. Prathapa Reddy B. A. B. L